Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 58 పేజీలు 8 వెల : 5 మంగళవారం 19 ఆగష్టు 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి
పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్లాక్ & వైట్ పేజీ |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| | ఫ్రంట్ పేజీ : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

# ఉచిత బస్సుకు ఆ కార్డు చెల్లదు..

మహిళలు ఆధార్, రేషన్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు వంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన అడ్రస్ కలిగిన గుర్తింపు కార్డుల సాయంతో బస్సు ఉచితంగా



ఏపీ: స్త్రీ శక్తి పథకం విజయవంతంగా అమలవుతోంది. రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఈ పథకంలో భాగంగా ఉచిత ప్రయాణ సౌకర్యం పొందుతున్నారు. బాలికలు, మహిళలు, ట్రాన్స్‌జెండర్లకు ఈ పథకం వర్తిస్తుంది. సరైన గుర్తింపు కార్డులు చూపించి ఐదు రకాల బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణించే వీలుంది. ఈ నేపథ్యంలో ఆర్టీసీ అధికారులు మహిళలకు కీలక విజ్ఞప్తి చేశారు. స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణానికి పాన్ కార్డు చెల్లదని చెప్తున్నారు. పాన్ కార్డు మీద అడ్రస్ ఉండకపోవటమే ఇందుకు కారణం.

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా స్త్రీ శక్తి పథకం విజయవంతంగా అమలవుతోంది. స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ప్రయాణ సదుపాయాన్ని పొందుతున్నారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తున్నారు. ఇక ఘాట్ రోడ్లలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వద్దని తొలుత నిర్ణయించిన ప్రభుత్వం.. ఆ తర్వాత ఆ నిర్ణయంలో కొంతమేరకు మార్పులు చేసింది. సింహాచలం అప్పన్న ఆలయానికి వచ్చే మహిళా భక్తులకు కూడా ఉచిత బస్సు పథకం అమలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. దీంతో సింహాచలం కొండపైకి వెళ్లే ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచితంగా ప్రయాణించే సౌలభ్యం చిక్కింది.

మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన గుర్తింపు కార్డులను చూపించి ఆంధ్రప్రదేశ్ మహిళలు స్త్రీ శక్తి పథకం ద్వారా బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తున్నారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వంటి ఒరిజినల్ పత్రాలను చూపించి ఉచిత బస్సు పథకం లబ్ధి పొందుతున్నారు. ఈ క్రమంలోనే ఆర్టీసీ అధికారులు మహిళలకు కీలక విజ్ఞప్తి చేశారు. స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకానికి పాన్ కార్డు పనికిరాదని ఆర్టీసీ అధికారులు చెప్తున్నారు. ఆధార్ కార్డు చూపించి పాన్ కార్డు పొందే వీలుంది.

అయితే పాన్ కార్డు మీద అడ్రస్ ఉండదు. ఈ నేపథ్యంలో పాన్ కార్డు ద్వారా ఆర్టీసీ బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణించేందుకు వీలుకాదని ఆర్టీసీ అధికారులు చెప్తున్నారు. స్త్రీ శక్తి పథకాన్ని కేవలం రాష్ట్రంలోని మహిళలకు మాత్రమే అమలు చేస్తున్న నేపథ్యంలో.. పాన్ కార్డు ఉపయోగపడదని చెప్తున్నారు. మహిళలు ఆధార్, రేషన్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు వంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన అడ్రస్ కలిగిన గుర్తింపు కార్డుల సాయంతో బస్సులలోఉచితంగా ప్రయాణించవచ్చని సూచిస్తున్నారు. విభిన్న ప్రతిభావంతులు, సీనియర్ సిటిజన్ కార్పొరేషన్ జారీ చేసిన పత్రాలకు కూడా అనుమతి ఉందంటున్నారు ఆర్టీసీ అధికారులు.

మరోవైపు స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం అమలుపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా నెలవారీ బస్ పాసులు తీసుకుంటూ కాలేజీలు, స్కూళ్లకు వెళ్లే విద్యార్థినులు, ఆఫీసులకు వెళ్లే ఉద్యోగినులు, వ్యాపారాల నిమిత్తం రోజువారీ ప్రయాణాలు సాగించే మహిళలకు ఉచిత బస్సు పథకం ద్వారా ఆ మేరకు డబ్బులు ఆదా కానున్నాయి. దీంతో ఆయావర్గాల నుంచి ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తమవుతోంది.



# నిర్మాణ రంగంలో స్వదేశీ వస్తువులనే వాడాలి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్: నగరంలో నిర్మాణ రంగం ఊపందుకుంటుందని, వినియోగదారుల ప్రయోజనాల మేరకు నిర్మాణరంగ సంస్థలు పనిచేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. హైటెక్స్‌లో నిర్వహించిన క్రెడాయ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా వస్తోన్న మార్పుల దృష్ట్యా బిల్డర్స్ స్వదేశీ వస్తువులనే ఉపయోగించాలని సూచించారు. నిర్మాణ రంగానికి ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. నిర్మాణ రంగ వ్యాపారులు ఇళ్ల నిర్మాణం నాణ్యతలో రాజీ పడొద్దన్నారు."ఇప్పటికే హైదరాబాద్.. ఐటీ, ఫార్మా రంగాల్లో దూసుకెళ్తోంది. నిర్మాణం రంగంలోనూ దూసుకుపోతోంది. అంతర్జాతీయ విమానాశ్రయాలు, జాతీయ రహదారులు మౌలిక వసతుల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందజేస్తోంది. వరంగల్‌లో విమానాశ్రయం రాబోతోంది. ఆదిలాబాద్‌లోని డిఫెన్స్ ఎయిర్‌పోర్టును ప్రజా ఎయిర్‌పోర్టుగా మారుస్తున్నాం. ఎంఎంటీఎస్ రైళ్లను ఏసీ రైళ్లుగా మారుస్తాం. సాంకేతిక కారణాలతో మెట్రో పెండింగ్‌లో ఉంది. దాన్ని త్వరలోనే పూర్తి చేస్తాం. సికింద్రాబాద్‌లో రూ.720 కోట్లతో రైల్వే పనులు చేస్తున్నాం.

# తిరుమలకు ఉచిత బస్సు వర్తిస్తుందా..



ఆంధ్రప్రదేశ్: కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్‌లో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించేందుకు గాను స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఆగస్టు 15, శుక్రవారం నుంచి ఈ పథకం రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. దీంతో పెద్ద సంఖ్యలో మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకుంటున్నారు. ఎక్స్‌ప్రెస్, పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ మెట్రో వంటి బస్సుల్లో ప్రభుత్వ గుర్తింపు కార్డును చూపించి.. ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చు.

ఈ పథకం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే తాజాగా స్త్రీ శక్తి పథకం అమలుకు సంబంధించి కొన్ని నిబంధనలు తెర మీదకు వచ్చాయి. వీటిల్లో ముఖ్యమైనది తిరుమలకు ఉచిత బస్సు ప్రయాణం అంశం. మరి ఇంతకు తిరుమలకు ఈ ఫ్రీ బస్సు పథకం వర్తిస్తుందా.. ఆర్టీసీ అధికారులు ఏమంటున్నారంటే..

ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం ప్రారంభించిన ఉచిత బస్సు పథకం తిరుమలకు మాత్రం వర్తించదని అధికారులు తెలిపారు. తిరుపతి నుంచి తిరుమల కొండపైకి వెళ్లాలనుకునే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లేదని తిరుమల డిపో అధికారులు స్పష్టం చేశారు. కొండపైకి వెళ్లే ఏ బస్సులో కూడా మహిళలకు ఈ పథకం వర్తించదని వారు తేల్చి చెప్పారు. అంటే మహిళలు తిరుపతి నుంచి తిరుమల కొండపైకి వెళ్లాలంటే తప్పనిసరిగా టికెట్ కొనాల్సిందే. ఈ నిర్ణయం వెనుక కొన్ని ప్రత్యేక కారణాలున్నాయని ఆర్టీసీ తెలిపింది. దీంతో తిరుమలకు వెళ్లాలనుకున్న రాష్ట్ర మహిళలకు నిరాశ తప్పలేదు.

తిరుమలకు ఉచిత ప్రయాణం లేకపోవడంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. దీంతో అధికారులు, టీడీపీ కార్యకర్తలు దీనిపై స్పందించారు. రాష్ట్రంలో ఉన్న మొత్తం బస్సుల్లో 85 శాతం బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేస్తున్నామని తెలిపారు. అంటే.. రాష్ట్రంలో 11,449 బస్సులు ఉండగా.. 85 శాతం బస్సుల్లో అంటే 8,458 బస్సులను స్త్రీ శక్తి కోసం కేటాయించామన్నారు. అయితే టీటీడీకి చెందిన సప్తగిరి బస్సుల్లో మాత్రం ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించలేమని తెలిపారు. ఎందుకంటే ఆ బస్సుల నిర్వహణ టీటీడీ కిందకు వస్తుంది. వాటిల్లో ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తే సాంకేతిక సమస్యలు తలెత్తే అవకాశం ఉంది అంటున్నారు. అందుకే తిరుమలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం లేదని తెలిపారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలు మొత్తం 5 రకాల బస్సుల్లో ఫ్రీగా ప్రయాణం చేయవచ్చని ప్రభుత్వం తెలిపింది. ఈ పథకం అమలు కోసం నెలకు రూ.161.83 కోట్లు.. సంవత్సరానికి రూ.1,942 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు తెలుపుతున్నారు. దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 87.62 లక్షల మంది మహిళలు లబ్ధి పొందుతారని అంచనా వేస్తున్నారు. ఈ పథకం వల్ల మహిళలకు చాలా మేలు కలుగుతుంది .

# పార్టీకి నష్టం కలిగిస్తే ఉపేక్షించను



తెదేపా నేతలకు అధినేత చంద్రబాబు హెచ్చరిక

ఎమ్మెల్యే దగ్గుపాటి వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం

కూన రవికుమార్, నసీర్ అహ్మద్‌లపైనా అసంతృప్తి

అమరావతి: గ్రూపు తగాదాలు, అంతర్గత విభేదాలతో పార్టీకి నష్టం కలిగించేలా ఎవరు వ్యవహరించినా ఉపేక్షించేది లేదని తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపైనా (జూనియర్ ఎన్టీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేసినట్లుగా బయటికొచ్చిన ఆడియో) చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్‌ల వ్యవహారంపై వచ్చిన వార్తలపైనా ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం పార్టీ ముఖ్యనేతలతో జూమ్ సమావేశం నిర్వహించిన చంద్రబాబు.. ఈ మూడు ఘటనలపైనా నివేదిక ఇవ్వాలని రాష్ట్ర అధిష్ఠానాన్ని ఆదేశించారు. ఎమ్మెల్యేలు కేంద్రంగా తలెత్తిన పలు వివాదాలు, ఘటనలపైనా చర్చించారు. నేతలు వ్యక్తిగతంగా చేసే తప్పుల వల్ల పార్టీకి నష్టం కలుగుతుందని మండిపడ్డారు. 'చిన్న విమర్శకు అవకాశం ఇచ్చేలా కూడా వ్యవహరించకూడదు. ఒకవేళ ఆయా ఘటనల్లో తమ తప్పు లేకున్నా.. తప్పుడు ప్రచారం జరుగుతున్నా వెంటనే బయటకు వచ్చి ప్రజలకు వాస్తవాలు చెప్పాలి' అని స్పష్టం చేశారు.

**స్త్రీశక్తిపై వైకాపా దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి**

స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకంపై గందరగోళం సృష్టించేందుకు వైకాపా అనుబంధ మీడియా ప్రయత్నిస్తోందని చంద్రబాబు మండిపడ్డారు. తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని నేతలకు నిర్దేశించారు. సూపర్ సిక్స్ పథకాల అమలు, ప్రజల స్పందన, పార్టీ పిలుపు మేరకు 'అన్నదాతా సుఖీభవ' పథకంపై చేపట్టిన కార్యక్రమాలపైనా చంద్రబాబు సమీక్షించారు. పథకాల అమల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు విధిగా భాగస్వాములు అయ్యేలా చూడాలని పార్టీ యంత్రాంగాన్ని ఆదేశించారు. పథకాల ద్వారా ప్రజలతో మమేకం అయితే ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందన్నారు. ఉచిత బస్సు ప్రయాణంపై అన్ని ప్రాంతాల్లోనూ మహిళల నుంచి

# ఒడిశాలో బయటపడ్డ బంగారు ఖనిజ నిక్షేపాలు



**ఒడిశా:** భారీ స్థాయిలో బంగారు ఖనిజ నిక్షేపాలు బయటపడినట్లు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) ప్రకటించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో సుమారు 10 నుంచి 20 మెట్రిక్ టన్నుల నిక్షేపాలను గుర్తించినట్లు తెలిపింది. సుందర్ గఢ్, నవరంగ్ పూర్, కియోంజర్, దేవగఢ్ జిల్లాల్లో ఇప్పటికే బంగారు నిక్షేపాల వెలికితీత పెద్ద ఎత్తున కొనసాగుతోంది. ఈ క్రమంలో మైనింగ్ కార్పొరేషన్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సంయుక్తంగా ఈ పరిశోధనలు చేపట్టాయి. అంతర్జాతీయ మార్కెట్లో పసిడి ధర చుక్కలను అంటుతున్న వేళ ఒడిశాలో బంగారు నిక్షేపాల సంగతి బయటపడడంతో అక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ దెబ్బతో రాష్ట్రం సంపన్న రాష్ట్రంగా మారిపోతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.బంగారు నిల్వలు ఉన్న ప్రాంతాలు..మయూర్ భంజ్ జిల్లాలోని ఝాసిపూర్, సూర్యాగుడా, రువంశి, ఇదెల్కుచా, మారెడిమి, సులేపట్, బదం పహాడ్

దేవగఢ్ జిల్లాలోని ఆదసా - రాంపల్లికియోంజర్ జిల్లాలో గోపూర్, గజీపూర్, మంకాడ్ చువాన్, సలేకానా, దిమిరి ముండామల్కాన్ గిరి, సంబల్ పూర్, బౌద్ జిల్లాల్లో సైతం పెద్ద ఎత్తున బంగారు నిల్వలు ఉన్నట్లు శాస్త్రవేత్తల అంచనా.

**వివిధ జిల్లాల్లో 20 టన్నుల వరకు నిక్షేపాల గుర్తింపు**

**సుందర్ గఢ్ సహా పలు జిల్లాల్లో మొదలైన వెలికితీత పనులు**

**రాష్ట్రం సుసంపన్నం కానుందని ఒడిశా వాసుల హర్షం**

# అలిపిరి చెకింగ్ పాయింట్ వద్ద భక్తుడి వాహనం స్కానింగ్..

తిరుమల: అలిపిరి చెకింగ్ పాయింట్ వద్ద శనివారం ఓ ఆసక్తికర ఘటన జరిగింది. కర్ణాటకలోని గుల్బర్గా ప్రాంతానికి చెందిన ఓ భక్తుడు కుటుంబంతో కలిసి శ్రీవారి దర్శనం కోసం వచ్చారు. కారులో తిరుమలకు వెళ్లే సమయంలో అలిపిరి చెకింగ్ పాయింట్ వద్ద టీటీడీ విజిలెన్స్ సిబ్బంది కారును తనిఖీ చేశారు. స్కానింగ్ చేసిన సమయంలో కారులో కనిపించింది చూసి విజిలెన్స్ సిబ్బంది షాక్ తిన్నారు. కొంతమంది ఆర్టీసీ బస్సులు వంటి ప్రజా రవాణా వ్యవస్థలో తిరుమలకు చేరుకుంటే.. మరికొందరు సొంత వాహనాలతో తిరుమలకు వస్తుంటారు. ఇంకొంతమంది అలిపిరి, శ్రీవారిమెట్టు వంటి నడక మార్గాల ద్వారా తిరుమలకు చేరుకుంటారు. అయితే



కార్లు, బైకులు, బస్సులలో తిరుమలకు వచ్చేవారిని అలిపిరి చెకింగ్ పాయింట్ వద్ద టీటీడీ విజిలెన్స్ సిబ్బంది తనిఖీ చేయడం జరుగుతుంది. తిరుమల కొండపైన మద్యం, మాంసం, ప్లాస్టిక్, బీడీలు, గుట్కా వంటి పదార్థాలు పూర్తిగా నిషిద్ధం. అలాంటి నిషేధిత వస్తువులను కొండపైకి రానివ్వకుండా.. అలాగే భక్తుల భద్రతను దృష్టిలో పెట్టుకుని అలిపిరి చెక్ పోస్టు వద్ద సిబ్బంది అన్ని వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఉంటారు. స్కానింగ్ యంత్రాల ద్వారా వాహనాలు, బ్యాగులను తనిఖీ చేస్తుంటారు. ఈ క్రమంలోనే శనివారం ఆసక్తికర ఘటన జరిగింది. కర్ణాటకకు చెందిన ఓ భక్తుడి వాహనం నుంచి టీటీడీ విజిలెన్స్ సిబ్బంది తాబేలును స్వాధీనం చేసుకున్నారు. గుల్బర్గాకు చెందిన ధనరాజ్ షిండే అనే భక్తుడు కుటుంబంతో కలిసి శ్రీశైలం వెళ్లారు. అక్కడి నుంచి తిరుమల శ్రీవారి దర్శనం కోసం తిరుమలకు వచ్చారు. ఈ క్రమంలోనే అలిపిరి చెకింగ్ పాయింట్ వద్ద విజిలెన్స్ సిబ్బంది వారి వాహనాన్ని స్కానింగ్ చేశారు. ఈ సమయంలో వాహనంలో తాబేలు కనిపించడంతో అవాక్కయ్యారు. విషయమేమిటని ధనరాజ్‌ను ఆరా తీస్తే.. శ్రీశైలం నుంచి వచ్చే సమ యంలో తమకు రోడ్డు మీద తాబేలు కనిపించిందని.. దానిని సంచిలో వేసుకుని వచ్చినట్లు ధనరాజ్ చెప్పుకొచ్చారు. దీంతో ధనరాజ్ వద్ద నుంచి విజిలెన్స్ అధికారులు తాబేలును స్వాధీనం చేసుకున్నారు.

# వేగంగా దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి



న్యూఢిల్లీ: వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో భాగంగా ఇండియా నెక్స్ జనరేషన్ రిఫామ్స్‌కు సంబంధించిన రోడ్‌మ్యాప్‌పై చర్చించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఉన్నత స్థాయి సమావేశం సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఢిల్లీలోని ప్రధాని నివాసంలో జరిగిన ఈ సమావేశంలో హోం మంత్రి అమిత్‌షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రోడ్ ట్రాన్స్‌పోర్ట్ మంత్రి నితిన్ గడ్కరి, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ఆర్థిక మంత్రి నిర్మలా
సీతారామన్, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయెల్ తదితరులు పాల్గొన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతం ఇవ్వడం, మౌలిక వసతులను మెరుగుపరచడం, గవర్నన్స్ పటిష్టత దిశగా వ్యూహాత్మక విధానాల రూపకల్పను ఉద్దేశించి ఈ సమావేశం నిర్వహించారు. ఈజీ ఆఫ్ లివింగ్, ఈజీ ఆప్ డూయింగ్ బిజినెస్, సర్వతోముఖాభివృద్ధి దిశగా వివిధ రంగాల్లో వేగవంతమైన సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరాన్ని మోదీ ఈ సందర్భంగా ప్రస్తావించారు. అనంతరం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ప్రధాని మోడీ వివరాలు వెల్లడించారు. నెక్స్ట్ జనరేషన్ రిఫామ్స్ కోసం రోడ్‌మ్యాప్ తెచ్చేందుకు జరిపిన సమావేశానికి అధ్యక్షత వహించానని, అన్నిరంగాల్లోనూ వేగవంతమైన సంస్కరణలు తాము కట్టుబడి ఉన్నామని ఆయన తెలిపారు. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి భారత్‌లో రెండ్రోజుల అధికార పర్యటనలో భాగంగా భారత్ చేరుకున్న నేపథ్యంలో మోదీ సమావేశం ప్రాధాన్యత సంచరిచుకుంది. అమెరికాతో వాణిజ్య సంబధాల్లో అనిశ్చితి, బీజింగ్, మాస్కోలతో వాణిజ్య సంబంధాలు పెంచుకునేందురు భారత్ ప్రయత్నిస్తున్న క్రమంలో కూడా ఈ సమావేశానికి ప్రాధాన్యతం ఏర్పడింది.

**ప్రధాని మోడీతో శుభాంశు శుక్లా భేటీ**

న్యూఢిల్లీ: అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం యాత్రను పూర్తి చేసుకుని స్వదేశానికి చేరుకున్న భారత వ్యోమగామి శుభాంశు శుక్లా సోమవారం ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ– అయ్యారు. ఈ సందర్భంగా శుభాంశు తన రోదసి ప్రయాణ విశేషాలను ప్రధాని తో పంచుకున్నారు. యాత్ర విజయవంతంపై మోదీ ఆయన్ను అభినందించారు. శుభాంశు శుక్లాతో సంభాషణ గొప్పగా సాగింది. అంతరిక్షంలో ఆయన అనుభవాలు, శాస్త్రసాంకేతిక రంగాల్లో పురోగతి, భారత్‌కు చెందిన ప్రతిష్ఠాత్మక 'గగన్‌యాన్' మిషన్ సహా అనేక అంశాలపై చర్చించాం. రోదసిలో శుభాంశు సాధించిన ఘనత పట్ల యావత్ దేశం గర్విస్తోందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. యాక్సియం–4 మిషన్‌లో భాగంగా జూన్ 25 నుంచి జులై 15 వరకు శుభాంశు శుక్లా తన బృందంతో కలిసి 'ఐఎస్ఎస్' యాత్ర నిర్వహించిన విషయం తెలిసిందే. దీని కోసం శిక్షణ పొందుతూ ఏడాదిగా ఆయన అమెరికాలో ఉన్నారు. ఆదివారం తెల్లవారుజామున భారత్‌కు తిరిగొచ్చారు. శుభాంశు అంతరిక్ష యాత్ర విజయవంతంపై లోక్‌సభలో ప్రత్యేకంగా చర్చించారు.

**ప్రధాని మోడీతో రాధాకృష్ణన్ భేటీ**

న్యూఢిల్లీ: మహారాష్ట్ర గవర్నర్, ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సోమవారంనాడు కలుసుకున్నారు. ఎన్డీయే సమావేశాల్లో పాల్గొనేందుకు, పలువురు నేతలను కలుసుకునేందుకు రాధాకృష్ణన్ ఢిల్లీకి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాని మోడీని కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఆయనకు నా అభినందనలు తెలియజేశాను. సుదీర్ఘ ప్రజా సేవ, అనుభవంతో ఆయన దేశ కీర్తిని పెంచారు. అదే అంకితభావంతో దేశానికి సేవలు కొనసాగించాలని కోరుకుంటున్నాను అని మోడీ ట్వీట్ చేశారు.

**మోడీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్**

ట్రంప్‌తో చర్చల వివరాలు పంచుకున్న అధ్యక్షుడు

న్యూఢిల్లీ: అనూహ్యంగా మరోమారు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రధాని మోడీతో ఫోన్‌లో మాట్లాడారు. ట్రంప్‌తో చర్చల వివరాలను చర్చించారు. సోమవారం పుతిన్ మోడీకి ఫోన్ చేసి మాట్లాడడం విశేషం. రష్యా అధ్యక్షుడు పుతిన్డు ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేశారు. ఉక్రెయిన్ యుద్ధం ముగింపు ప్రయత్నాల్లో భాగంగా ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో అలాస్కా వేదికగా జరిగిన సమావేశానికి సంబంధించిన వివరాలను పంచుకున్నారు. ప్రధాని మోదీ ఈ విషయాన్ని ధ్రువీకరించారు.

డొనాల్డ్ ట్రంప్ తో అలాస్కా భేటీ–కి సంబంధించిన వివరాలను పంచుకున్నందుకు పుతిన్‌కు ధన్యవాదాలు. ఉక్రెయిన్ వివాదాన్ని శాంతియుతంగానే పరిష్కరించుకోవాలని భారత్ మొదటినుంచి పిలుపునిస్తోంది. ఈ విషయంలో అన్ని ప్రయత్నాలకు మద్దతు ఇస్తాం అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ప్రధాని మోదీ, పుతిన్‌లు మాట్లాడుకోవడం పది రోజుల్లో ఇది రెండోసారి. ఈ నెల 8న కూడా ఇరునేతలు ఫోన్‌లో సంభాషించారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు సంబంధించి తాజా పరిస్థితులను మోదీకి పుతిన్ వివరించినట్లు–తెలిసింది. ఈ సంక్షోభం ముగింపునకు శాంతియుత చర్చలే పరిష్కార మార్గమని భారత్ తన వైఖరిని మరోసారి స్పష్టం చేసినట్లు పీఎంవో వెల్లడించింది.

# అగ్రివర్సిటీ కళాశాలల్లో 15 శాతం సీట్లు



తెలంగాణ: 2025–26 విద్యా సంవత్సరం నుంచి బీఎస్సీ (అగ్రి), బీటెక్ (ఫుడ్‌టెక్నాలజీ) కోర్సులలో 15 శాతం సీట్లను వారికి ప్రత్యేక కోటా కింద కేటాయించనున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం వ్యవసాయ కుటుంబాల పిల్లలకు ఉన్నత విద్యను అందించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు. ఈ ప్రత్యేక కోటాకు ఎవరు అర్హులనే దానిపై విశ్వవిద్యాలయం ఆదివారం మార్గదర్శకాలను విడుదల చేసింది. విద్యార్థులు 4వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తమ విద్యాభ్యాసంలో కనీసం నాలుగేళ్లు ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివి ఉండాలి. ఇది ప్రభుత్వ విద్యను ప్రోత్సహించడంతో పాటు, నిజమైన అర్హులైన విద్యార్థులను ఎంపిక చేయడానికి దోహదపడుతుంది.

విద్యార్థి లేదా వారి తల్లిదండ్రులు తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు కలిగి ఉండాలి. ఒకవేళ జాబ్‌కార్డు లేకపోతే, కుటుంబం ఎకరం లోపు భూమిని కలిగిఉండాలి. ఈ నిబంధన తక్కువ ఆదాయ వర్గాల కుటుంబాలకు ప్రాధాన్యత ఇస్తుంది. విద్యార్థి లేదా వారి తల్లిదం డ్రులు, తాతల పేరిట ఎలాంటి వ్యవసాయ భూమి ఉండరాదు. ఇది కేవలం వ్యవసాయ కూలీల పిల్లలకు మాత్రమే ఈ అవకా శం కల్పించాలనే విశ్వవిద్యాలయం లక్ష్యాన్ని స్పష్టం చేస్తుంది. ఈ నిబంధనల అమలు ద్వారా, నిజమైన రైతుకూలీల పిల్లలకు వ్యవసాయ సంబంధిత కోర్సులలో ప్రవేశం లభిస్తుం దని, వారు వ్యవసాయ రంగంలో నైపుణ్యం సాధించి భవిష్యత్తులో దేశాభివృ ద్ధికి తోడ్పడతారని విశ్వవిద్యాలయం ఆశాభావం వ్యక్తం చేసింది.

**బీటెక్ తరగతుల ప్రారంభ గడువు పొడిగింపు**

గతంలో ఆగస్టు 14గా ఉన్న గడువును ఇప్పుడు సెప్టెంబర్ 15 వరకు పొడిగించింది. ఈ నిర్ణయం విద్యార్థులకు, కళాశాలలకు మరింత వెసులుబాటు కల్పించనుంది. తెలంగాణలో ఎంసెట్ కౌన్సెలింగ్ చివరి దశ ముగియడంతో.. చాలా ఇంజనీరింగ్ కళాశాలలు సోమవారం నుంచి, మరికొన్ని కళాశాలలు ఆగస్టు 25 నుంచి ఓరియంటేషన్ కార్యక్రమాలను ప్రారంభించనున్నాయి. ఇది విద్యార్థులు తమ కోర్సులకు అలవాటు పడటానికి సహాయపడుతుంది. బీటెక్ బయోటెక్నాలజీ కోర్సులో ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు చెరి సగం సీట్లు కేటాయిస్తారు. ఇప్పటివరకు ఎంసెట్ కౌన్సెలింగ్‌లో భాగంగా ఎంపీసీ విద్యార్థులకు మాత్రమే సీట్లు కేటాయించారు. బీఫార్మసీ కళాశా లలకు ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇంకా అనుమతు లు ఇవ్వలేదు. ఈ అనుమతులు వచ్చాకే బయోటెక్నాలజీ, బీఫార్మసీ సీట్లను భర్తీ చేయనున్నారు. అందువల్ల, అనేక కళాశాలలు బయోటెక్నాలజీ విద్యార్థులకు తరగతుల ప్రారంభ తేదీని తర్వాత తెలియజేస్తామని ప్రకటిస్తున్నాయి. బీటెక్ ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థులు తమ బ్రాంచీలను మార్చు కోవడానికి ఆగస్టు 18, 19వ తేదీలలో అంతర్గత స్లైడింగ్, వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ జరుగుతుంది. బ్రాంచ్ మార్చుకున్న విద్యార్థులకు కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తిస్తుందని ఎంసెట్ ప్రవేశాల కమిటీ కన్వీనర్ శ్రీదేవసేన తెలిపారు. వీరికి ఆగస్టు 22 లోపు సీట్లు కేటాయించబడతాయన్నారు.

## ఎట్టకేలకు రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్..!

తెలంగాణ: రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రైల్వే క్రాసింగ్ గేట్ల వల్ల సమీప గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. రైల్వే లైన్లు ఉన్న ప్రాంతాల్లో ఇలాంటి సమస్యలు సర్వసాధా రణం. రవాణాకు, ప్రజల రాకపోకలకు ఇవి ఆటంకం కలిగిస్తున్నాయి. ప్రస్తుతం రైల్వే అధికారులు అక్కడక్కడా ఓవర్ బ్రిడ్జిలు నిర్మిస్తున్నప్పటికీ.. ఇంకా చాలా చోట్ల నిర్మాణా లు అవసరం ఉన్నాయి. అలాంటి ప్రాం తాల్లో ఒకటి ఖమ్మం జిల్లాలోని చింతకాని మండ లం, రామకృష్ణాపురం గ్రామం. ఈ ప్రాంత ప్రజలు, ముఖ్యంగా రైతులు, తమ పొలాలకు వెళ్లాల న్నా, ఇతర పనుల కోసం వెళ్లాలన్నా తరచుగా రైల్వే గేట్లు మూసి ఉండడం వల్ల తీవ్ర ఇబ్బం దులకు గురవుతున్నారు. రామకృష్ణాపురం సమీపంలోని 107వ రైలు క్రాసింగ్ వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం స్థానిక ప్రజలు, నాయ కులు ఎప్పటి నుంచో కృషి చేస్తున్నారు. ఈ సమస్యను రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకె ళ్లారు. ఆగస్టు 7న రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు లేఖ రాశా రు. ఆ లేఖలో.. రైల్వే గేటు తరచూ మూసివే యడం వల్ల గ్రామస్తులు ఎదుర్కొంటున్న కష్టాలను వివరించారు. ఈ అభ్యర్థనపై రైల్వే మంత్రి సానుకూలంగా స్పందించారు. ఎంపీ రవిచంద్రకు తిరిగి లేఖ రాస్తూ.. ఈ బ్రిడ్జి నిర్మాణం అంశం కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో ఉందని తెలిపారు. ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని రైల్వే ఉన్నతాధికారు లను ఆదేశించామని ఆయన ఎంపీకి రాసిన లేఖలో పేర్కొన్నారు.

## ప్రభుత్వ స్థలాలకు ఆన్‌లైన్ వేలం..



హైదరాబాద్: హైదరాబాద్‌లోని స్థిరాస్తి మార్కెట్‌లో పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం తన భూములను ఆన్‌లైన్ వేలం ద్వారా విక్రయించడానికి సిద్ధమైంది. ఈ వేలం ప్రక్రియ ద్వారా ప్రభుత్వ ఖజానాకు గణనీయమైన ఆదాయం సమకూరుతుందని అధికారులు భావిస్తున్నారు. తొలి దశలో రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి, మెదక్ జిల్లాల పరిధిలోని ప్రభుత్వ స్థలాలను విక్రయి ంచనున్నారు. ఈ బాధ్యతను హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీకి అప్పగించారు. ఈ వేలంలో ఆఫ్‌సెట్ ధర చదరపు గజానికి సగటున రూ. 25,000 – రూ. 35,000 వరకు నిర్ణయించే అవకాశం ఉంది. అయితే, కోకాపేట, పుప్పాలగూడ వంటి అత్యంత విలువైన ప్రాంతాల్లో ఈ ధరలు చాలా ఎక్కువగా ఉంటాయి. గతంలో కోకాపేట నియోపోలి స్‌లో జరిగిన వేలంలో ఒక చదరపు గజం ఏకంగా రూ. 1 లక్ష వరకు ధర పలికింది. ఎకరా భూమిని రూ. 100 కోట్లకు కొనుగోలు చేశారు. ఇప్పుడు, కోకాపేట్‌లోని సర్వే నంబర్ 144లో ప్రభుత్వానికి చెందిన 8,591 చదరపు గజాల స్థలాన్ని, అలాగే సర్వే నంబర్ 146లో 1400 చదరపు గజాల స్థలాన్ని ఈ–వేలం వేయడానికి సిద్ధమైంది. ఒకటి రెండు రోజుల్లో దీనికి సంబంధించిన అధికారిక నోటిఫికేషన్ విడుదల కానుంది. ప్రభుత్వ భూముల వేలం ప్రక్రియలో ఇది తొలిసారి కాదు. గతంలో హౌసింగ్ బోర్డుకు చెందిన స్థలాలను వేలం వేయగా మంచి స్పందన లభించింది. అదేవిధంగా, ఇటీవల తొర్రూరులో జరిగిన ప్లాట్ల ఈ–వేలంలో అంచనా ధర కంటే మూడు రెట్లు అధికంగా ధరలు పలికాయి. ముఖ్యంగా కార్నర్ ప్లాట్లకు అధిక డిమాండ్ వచ్చింది. ప్రస్తుతం వేలం వేయబోతున్న కొన్ని ప్లాట్లు అక్రమార్కుల చెరలో ఉన్నాయి. ఈ భూములకు నకిలీ పత్రాలు సృష్టించడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఆన్‌లైన్ వేలం ప్రక్రియ ద్వారా అక్రమాలను అరికట్టవచ్చని, ప్రభుత్వ భూములను రక్షించవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈ వేలం ద్వారా వచ్చిన నిధులను ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించనున్నారు.

## జైలు నుంచి విడుదలైన 24 గంటల్లోనే చోరీ

హైదరాబాద్: చిక్కడపల్లిలో జరిగిన భారీ చోరీ కేసును పోలీసులు ఛేదించారు. వివేక్ నగర్‌కు చెందిన రిటైర్డ్ ఉద్యోగి ఇంట్లో దొంగతనం చేసిన కర్ణాటకకు చెందిన బ్రూస్లీ, ఖమ్మం జిల్లాకు చెందిన సాయికుమార్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 28 తులాల బం గారం స్వాధీనం చేసుకున్నారు. నిందితు లిద్దరిపై గతంలో అనేక కేసులు నమోద య్యాయి. జైలు నుంచి విడుదలైన 24 గంటల్లోనే బ్రూస్లీ ఈ చోరీకి పాల్పడ్డాడు.

హైదరాబాద్ చిక్కడపల్లిలో జరిగిన భారీ చోరీ కేసును పోలీసులు కేవలం 48 గంట ల్లోనే ఛేదించారు. వివేక్ నగర్‌కు చెందిన రిటైర్డ్ ఉద్యోగి నారాయణ ఇంట్లో ఈ నెల 15 న జరిగిన దొంగతనం కేసులో ఇద్దరు నింది తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి 28 తులాల బంగారు ఆభర ణాలు, రూ. 25,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి ఈ వివరాలను వెల్లడించారు. నారాయణ ఇంట్లో దాదాపు 30 తులాల బంగారం, కొంత నగదు అపహరణ కు గురికావడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే రంగంలోకి దిగిన క్రైమ్, టాస్క్ ఫోర్స్ బృందాలు సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు ప్రారంభించి, నిందితు లను గుర్తించాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడు కర్ణాటకకు చెందిన బ్రూస్లీ, మరో నిందితుడు ఖమ్మం జిల్లాకు చెందిన సాయి కుమార్ అని పోలీసులు తెలిపారు. ప్రధాన నిందితుడు బ్రూస్లీ ఈ నెల 13న మరో చోరీ కేసులో చర్లపల్లి జైలు నుంచి బెయిల్‌పై విడుదల య్యాడు. అదే జైలులో సాయికుమార్‌తో పరిచయం ఏర్పడింది. నిందితులిద్దరిపై గతంలో అనేక పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. బ్రూస్లీపై 67, సాయికుమార్‌పై 63 కేసులు ఉన్నాయని, వీరిద్దరిపై గతంలో పీడీ యాక్ట్ కూడా నమోదైందని డీసీపీ తెలిపారు. ఈ కేసును వేగంగా ఛేదించిన పోలీసు బృందాలను డీసీపీ శిల్పవల్లి అభినందించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులను గమనిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రయాణాలు చేసేటప్పుడు ఇంటికి సరైన జాగ్రత్తలు తీసుకోవాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల చాలా ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు.

**సాయికుమార్ బ్రూస్లీ బెయిల్ కోసం కొంత డబ్బు సమకూ ర్చాడు. జైలు నుంచి విడుదలైన 24 గంట ల్లోనే ఈ భారీ చోరీకి పాల్పడ్డాడు. రిటైర్డ్ ఉద్యోగి నారాయణ ఇంట్లోకి చొరబడి బంగారం అపహరించారు. దొంగలించిన సొత్తు నుంచి బ్రూస్లీ కొన్ని బంగారు ఆభరణాలు సాయికుమా ర్‌కు ఇచ్చాడు. నారాయణ గూడలోని సుంద రయ్య పార్క్ వద్ద వీరిద్దరూ కలిసి సొత్తును పంచుకున్నారు. అయితే అప్పటికే నిఘా ఉంటిన పోలీసులు.. వీరిద్దరిని అనుమానాస్పదంగా గుర్తించి విచారించగా.. నేరం అంగీకరించారు.**

## బార్ అండ్ రెస్టారెంట్ కు దరఖాస్తు ఆహ్వానం: ఎక్సైజ్ సీఐ. రామాంజనేయులు

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూర్ ఆగస్టు 18:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరాల 03 సంవత్సరాల కాలపరిమితికి బార్ అండ్ రెస్టారెంట్ నడుపుకొనుటకు లైసెన్సుదారులకు ఆహ్వానిస్తూ నూతన పాలసీ ప్రకటించినది. ఇందులో భాగంగా నంద్యాల జిల్లా పరిధిలో మొత్తం 19 బార్ అండ్ రెస్టారెంట్ లకు దరఖాస్తులు ఆహ్వానిస్తూ నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్.రవికుమార్ గెజిట్ ప్రకటన చేశారు. 2025 సెప్టెంబర్ 1వ తారీకు నుంచి 2028 ఆగస్టు 31 వరకు అనగా (03) సంవత్సరాల కాలపరిమితికి బార్ అండ్ రెస్టారెంట్ నడుపుకొనుటకు లైసెన్సుదారులకు ఆహ్వానించారు.
ఒక్కో దరఖాస్తు రూ.5,00,000 చెల్లించి ఆన్లైన్, ఆఫ్లైన్, హైబ్రిడ్ విధానములో దరఖాస్తు చేసుకోవచ్చు.
నందికొట్కూరు బార్ అండ్ రెస్టారెంట్ కు మొదటి సం లైసెన్సు ఫీజు రూ.35,00,000 అలాగే తదుపరి 2026-27 సం. నకు రూ. 38,50,000 లైసెన్సు ఫీజు, 2027-28 సం.నకు రూ.43,35,000 లైసెన్సు ఫీజు చెల్లించవలెను.అలాగే, నంద్యాల మున్సిపాలిటీ-14 బార్ అండ్ రెస్టారెంట్లు మొదటి సంవత్సరం లైసెన్సు ఫీజు రూ.55,00,000



నందికొట్కూరు మున్సిపాలిటీ-1 బార్ అండ్ రెస్టారెంట్ మొదటి సంవత్సరం లైసెన్సు ఫీజు రూ.35,00,000,ఆళ్లగడ్డ మున్సిపాలిటీ-1 బార్ అండ్ రెస్టారెంట్ మొదటి సంవత్సరం లైసెన్సు ఫీజు రూ.35,00,000 డోన్ మున్సిపాలిటీ-1 బార్ అండ్ రెస్టారెంట్ మొదటి సంవత్సరం లైసెన్సు ఫీజు రూ.55,00,000 బేతంచెర్ల నగరపంచాయతీ-1 బార్ అండ్ రెస్టారెంట్ మొదటి సంవత్సరం లైసెన్సు ఫీజు రూ.35,00,000,ఆత్మకూరు మున్సిపాలిటీ-1 బార్ అండ్ రెస్టారెంట్ మొదటి సంవత్సరం లైసెన్సు ఫీజు రూ.35,00,000 గా నిర్ణయిస్తూ,ప్రభుత్వం తీసుకున్న పాలసీ మేరకు నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్.రవికుమార్ గెజిట్ ప్రకటన చేశారు. బార్ అండ్ రెస్టారెంట్ల కొరకు దరఖాస్తు సమర్పించే ఔత్సాహికులు ఈ నెల 26 తారీకు సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తులు సమర్పించవచ్చు..
నంద్యాల మున్సిపాలిటీ, నందికొట్కూరు మున్సిపాలిటీ, ఆళ్లగడ్డ మున్సిపాలిటీ, డోన్ మున్సిపాలిటీ, ఆత్మకూరు మున్సిపాలిటీ, బేతంచెర్ల నగరపంచాయతీలకు నంద్యాల పట్టణం ఉన్న జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో
దరఖాస్తు సమర్పించవచ్చు. బార్ అండ్ రెస్టారెంట్లు కు దరఖాస్తులు నుంచి ఈనెల 28వ తారీకు నంద్యాల జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో లాటరీ పద్ధతిన దరఖాస్తులు ఎంపిక చేయడం జరుగును. అని దరఖాస్తులు సమర్పించడంలో ఏదైనా సందేహాలు ఉన్న కౌంటర్లులో ఉన్న అధికారులను సంప్రదించి సందేహాలు నివృత్తి చేసుకోవచ్చు అని ఒక ప్రకటనలో నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్.రవికుమార్ తెలియచేశారు.



## మదర్ మిల్క్ డైరీ ప్రారంభోత్సవ కార్యక్రమం

ఎమ్మిగనూరు పట్టణంలోని వివర్స్ కాలనీలో YWCS గ్రౌండ్ ఎదురుగా మదర్ మిల్క్ డైరీ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి శ్రీ వీరుపాక్షి రెడ్డి గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా డైరీ యజమాని శ్రీ మల్లి గారు వీరుపాక్షి రెడ్డి గారిని శాలువా కప్పి, పూలమాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భారీ వర్షాలకు అన్నదాతకు అపార నష్టం

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ఆగస్టు 18**



సి.బెళగల్ మండల వ్యాప్తంగా ఆదివారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు పత్తి, కంది, ఉల్లి రైతులకు భారీ నష్టాలను మిగిల్చాయి. పలుచోట్ల భారీ వర్షాలకు పంట పొలాలు మునిగి రైతులకు తీవ్ర నష్టాలను కలిగిస్తున్నాయి. సి. బెలగల్ మండల వ్యాప్తంగా ఆదివారం రాత్రి నుంచి 36.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని ఏఎస్ఓ ఆదినారాయణ తెలిపారు.నది తీర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:సి.బెళగల్ మండలంలో ప్రవహించే తుంగభద్ర నది ప్రవాహం1,20,000 వేల క్యూసెక్కులకు చేరే అవకాశం ఉందని,మండలంలోని నది తీర గ్రామ ప్రాంతాలైన తిమ్మందొడ్డి, సంగాల, గుండ్రేవుల, కొండాపురం, పల్దొడ్డి, మూడుమాల ,ఈర్లదిన్నె ,కె.సింగవరం, కొత్తకోట గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ వెంకటలక్ష్మి అన్నారు. రెవెన్యూ అధికారులు లోతట్టు గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు.

# భవన నిర్మాణం కొరకు కేటాయించిన స్థలం

**డా. బి. ఆర్.అంబేద్కర్ గారి భవన నిర్మాణం కొరకు కేటాయించిన స్థలములో మున్సిపాలిటీ వారు ఈ స్థలము మున్సిపాలిటీకి చెందినది అని పాతి పెట్టిన బోర్డును తొలగించాలని మరియు ఎస్సీ కమ్యూనిటీ హాల్ నందు ఉన్నటువంటి సచివాలయమును తొలగించి ఎస్సీ కమ్యూనిటీ ప్రజల ఉపయోగ కొరకు అప్పగించాలని,**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఆగస్టు 18 సోమవారం స్థానిక పట్టణంలో లెదర్ సొసైటీ లో వర్కర్స్ కు జరిగిన అన్యాయం పై CBI ఎంక్వయిరీ వేయాలని,PGRS లో DRO గారికి వినతిపత్రంలి అందజేత.
ఎమ్మిగనూరు పట్టణమునందుగల ఎస్సీ కమ్యూనిటీ హాల్ మరియు భవన నిర్మాణానికి కేటాయించిన స్థలం కు సంబంధించి BCRF ( బహుజన సివిల్ రైట్స్ ఫోరం ) సభ్యులు మరియు వివిధ సంఘాల ఆధ్వర్యంలో DRO%గారిని కలిసి సమస్యలను పరిష్కరించాలని కొన్ని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం అయినది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ భవన నిర్మాణం కొరకు కేటాయించినటువంటి స్థలములో మున్సిపాలిటీ వారు ఉంచినటువంటి బోర్డును వెంటనే తొలగించి, భవన నిర్మాణం కొరకు కేటాయించినటువంటి స్థలమును సర్వేర్ ద్వారా కొలిపించి హద్దులు చూపించి ప్రహరి గోడను నిర్మించి భవన నిర్మాణం కొరకు కేటాయించిన 60 లక్షల రూపాయల బడ్జెట్ను సద్వినియోగ పరచి భవన నిర్మాణాన్ని చేపట్టాలని, మరియు ఎస్సీ కమ్యూనిటీకి గత 30 సంవత్సరముల క్రితం కేటాయించబడినటువంటి కమ్యూనిటీ హాల్ లో నిర్వహించబడుతున్న సచివాలయాలను తొలగించి ఎస్సీ కమ్యూనిటీ ప్రజలు వివిధ కార్యక్రమాలను నిర్వహించుకొనుటకు కమ్యూనిటీ ప్రజలకు హాల్ ను అప్పగించాలని,లెదర్ సొసైటీ లో వర్కర్స్ కు జరిగిన అన్యాయం పై %CBI% ఎంక్వయిరీ చేయాలనీ అధికారులకు తెలియజేశారు. ఇందుకు అధికారులు సానుకూలంగా స్పందించి త్వరితగతిన సమస్య పరిష్కారం కొరకు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ భవన నిర్మాణ ఐక్య కార్యచరణ సభ్యులు బి సి ఆర్ ఎఫ్ ప్రతినిధులు %k%. సునీల్ కుమార్, పల్లవి దిలీప్ కుమార్, %AP MRPS% నాయకులు పార్లపల్లి జయన్న, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు జడ రవి,
ముత్తు సుమాల, సోగునూర్ ప్రశాంత్ కుమార్,నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు చార్లెస్, కడివేళ్ల రాజశేఖర్ తదితరులు వారు పాల్గొన్నారు.

## దరఖాస్తులన్నీ నాణ్యతగా పరిష్కరిస్తాం: తహసిల్దార్ వెంకటలక్ష్మి



**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ ఆగస్టు 18**

ప్రజా సమస్యల పరిష్కార వేదికలోని ప్రతి దరఖాస్తును నాణ్యతగా పరిష్కరిస్తామని తహసిల్దార్ వెంకటలక్ష్మి అన్నారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఆరు దరఖాస్తులు వచ్చాయని ఆమె తెలిపారు. ఆరు దరఖాస్తులు కూడా ఆన్లైన్ పాస్ బుక్ ల కొరకు దరఖాస్తులు వచ్చాయని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాణెమ్మ, డిప్యూటీ ఎంపీడీఓ మహేశ్వరి, మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గోనే నాయక్, ఏపీఓ రామన్న, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి, ఆర్ ఐ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో కల్పించాలి - బీఎస్పి డిమాండ్

**బీసీలకు 50% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేసిన లిబోయ రవికుమార్**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఆగస్టు 18 సోమవారం**



బహుజన్ సమాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ గారు మరియు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో 18-08-2025 సోమవారం రోజు లిబీసీలకు 50 శాతం రిజర్వేషన్లు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో కల్పించాలని లిబహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో భాగంగా కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు బహుజన్ సమాజ్ పార్టీ కర్నూలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి లిమంచాల లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు మరియు లిజిల్లా ఇన్చార్జీలు లిబొగ్గుల వనమన్న గాడి అరుణ్ కుమార్ జిల్లా అధ్యక్షులు లిగుదిపి సామేలు జిల్లా ఉపాధ్యక్షులు లిబోయ రవికుమా ప్రధాన కార్యదర్శి లిరామలింగయ్య సలహాదారులు లిసుంకన్న, శాంతిరాజు మరియు నియోజకవర్గాల నాయకులు కొమ్ము రమేశ్, బంగారప్ప, ఫయాజ్, మధుకర్, కర్నూలు సిటీ కన్వీనర్ సాదిక్ సాధికార మరియు ఆయా నియోజకవర్గాల నుంచి వచ్చిన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నాయకులు మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గాలు స్వాతంత్రం తరువాత భారతదేశంలో వెనుకబడి పోవడాన్ని గమనించిన లిడాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన లిఆర్టికల్ 340 ప్రకారం 1953లో లికాకా కాలేల్కర్ కమిషన్ 1978లో మండల్ కమిషన్లు వేయడం ద్వారా వారి స్థితిగతులను అప్పటి ప్రభుత్వాల ముందు నివేదిక రూపంలో ఉంచిన అప్పటి ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ఆ కమిటీలు అమలుకు నోచుకోకుండా ఉన్నాయని వారు విమర్శించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీలు నిర్లక్ష్యమే దీనికి ప్రధాన కారణమని వారన్నారు. అయితే 1991లో మాన్యశ్రీ కాన్సిరామ్ గారు ఢిల్లీ బోర్డ్ క్లబ్ లో బీసీలకు నిర్వహించిన 40 రోజుల సుదీర్ఘ ధర్నా కార్యక్రమంలో లిమండల కమిషన్ అమలు చేయండి లేదా కుర్చీ ఖాళీ చేయండి అనే నినాదంతో ఆయన బీసీల కోసం పోరాటం చేయడం జరిగింది. బాబాసాహెబ్ అంబేద్కర్ 340 ఆర్టికలను పొందుపరచడం ద్వారా శ్రీ మాన్యవర్ కాన్సిరాం గారు మండల్ కమిషన్ అమలు చేయమని ధర్నా చేయడం ద్వారా బీసీలకు మండల కమిషన్ అమలు చేయడం జరిగింది. అయితే బిజెపి, కాంగ్రెస్ చేతన ప్రభుత్వమైన నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం వి.పి సింగ్ నాయకత్వంలో మండల కమిషన్ను అమలు చేయడం జరిగింది. దాంట్లో కూడా కేవలం 27% మాత్రమే రిజర్వేషన్లు బీసీలకు ఇవ్వడం జరిగింది. దీన్ని 50% పెంచాలని బెహన్ కుమారి మాయావతి గారి నాయకత్వంలో బీసీ కులజనగణన నైతేనేమి బీసీలకు 50% రిజర్వేషన్లు పెంచాలన్న డిమాండ్తో దేశవ్యాప్తంగా ఈరోజు పిలుపునిచ్చిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈరోజు కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ఈ ధర్నాలు మేము ఒక్కటే డిమాండ్ చేస్తూ ఉన్నాము బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి లేదంటే దేశవ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తామని లేదంటే మేము అధికారంలోకి వచ్చిన తర్వాత మాయావతి గారు బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ డిమాండ్ ను రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వెంటనే దీనిపై స్పందించి బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని చెప్పి డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు, నియోజకవర్గాల ప్రతినిధులు, మండలాల పదాధికారులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి తదనంతరం డిఆర్ఓ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది.

## పార్లమెంట్లో ఎన్నికల సంస్కరణలపై చర్చించాలి !

బిహార్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వ్యవహారం రచ్చ కొనసాగుతోంది. నిజంగానే ఇందులో లోపాలు ఉంటే పరిశీలించి, పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్ర ఎన్నికల సంఘంపై ఉంది. అందుకు బీహార్ ఎన్నికల సంఘం వెంటనే కార్యాచరణకు దిగాల్సి ఉంది. ఎందుకంటే దేశంలో ఇన్నేళ్లయినా సమగ్ర ఓటు విధానం లేకుండా పోయింది. రాజకీయ నాయకులు ప్రమేయంతో మార్పులు, చేర్పులు చేయడం అలవాట య్యింది. వ్యవస్థీకృత లోపాలకు ఇన్నేళ్లు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీది ప్రధాన బాధ్యత. అలాగే దానిని కొనసాగిస్తున్న బిజెపిది కూడా. ఈ రెండు పార్టీల పాలనలో కేంద్ర ఎన్నికల సంఘం సర్వస్వతంత్రంగా పని చేయకుండా డమ్మీ పాత్రను పోషించేలా తయారయ్యింది. అలాగే గత పదేళ్లుగా అధికారం చెలాయిస్తున్న మోడీ కూడా ఎన్నికల సంఘాన్ని పటిష్టం చేయకుండా, మరింతగా దిగజారేలా చేస్తూ వచ్చారు. నిజానికి ఓటరు కార్డును పక్కాగా, పకడ్బందీగా రూపొందించడం పెద్ద పనికాదు. ఆధార్, పాన్ కార్డు తరహాలో పక్కాగా ఓటరు కార్డును రూపొందించవచ్చు. కానీ ఎన్నికల సంఘం ఈ తరహా ప్రయత్నాలు చేయడం లేదు. అలాగే ఎన్నికల సంఘం తీరుపై కారాలు మిరియాలు నూరుతున్న రాహుల్ ఎందుకు ఎన్నికల సంస్కరణల పై మాట్లాడడం లేదు. ఎందుకు నిజాయితీగా వ్యవహరించడం లేదు. ఎందుకు పార్లమెంటులో చర్చకు దిగడం లేదు. కేవలం బీహార్ విషయమే గాకుండా మొత్తం ఎన్నికల సంస్కరణలపై మాట్లాడడం ద్వారా, విపక్షనేతగా తన సత్తా చాటుకోవాలి. అలా కాకుండా బీహార్ జాబితాను ముందేసుకుని మాట్లాడితే, ఆ రాష్ట్ర ఎన్నికలు ముగిసాక సమస్య మళ్లీ మొదటికే వస్తుంది. ఎన్నికల జాబితాలో ఎప్పుడు పడితే అప్పుడు ఇష్టం వచ్చినట్లు మార్పులు చేయడం, ఒకే ఇంటినూ వందల సంఖ్యలో ఓట్లు ఉండడం, ఒకే ఇంట్లో ఉన్నవారికి వేర్వేరు పోలింగ్ బూతుల్లో ఓటు కల్పించడం చూస్తున్నాం. నిజానికి దొంగ ఓట్ల సమస్య కూడా ఉంది. దొంగ ఓట్లు వేస్తే ఉరిశిక్ష విధించాలి. పార్టీ మారిన ఎమ్మెల్యేలు అర్హత కోల్పోయేలా చేయాలి. తెలంగానలో పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేల విషయంలో సుప్రీం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా, ఈ విషయంలో రాహుల్ ఎందుకు మాట్లాడడం లేదో చెప్పాలి. అందుకే ఎన్నికల సంస్కరణలపై రాహుల్ ముందు మాట్లాడాలి. ప్రతిపక్షనేతగా బాధ్యత తీసుకోవాలి. మోడీ సర్కార్ను నిలదీయడం కాదు. దేశ భవిష్యత్ కోసం బాధ్యతగల ప్రతిపక్ష నేతగా మాట్లాడాలి. పటిష్టమైన ఎన్నికల విధానం అమలు కావాలంటే సంస్కరణలు రావాలి. ఇందులో ఉన్న లోటుపాట్లకు సంబంధించి అన్ని విషయాల్లో చర్చ జరగాలి. ఈ పార్లమెంట్ సమావేశాల్లో చర్చ జరిగేలా రాహుల్ బాధ్యత తీసుకోవాలి. ఈ పని ఇన్నేళ్లుగా ఎందుకు చేయడం లేదన్నది గమనించాలి. ఇకపోతే ఒక్క శేషన్ కాలంలోనే ఎన్నికల సంఘం గట్టిగా పనిచేసింది. బీహార్ జాబితా వ్యవహారపై సవాల్ చేసిన పిటిషన్లపై విచారణలో భాగంగా దేశ సర్వోన్నత న్యాయస్థానం భారత ఎన్నికల సంఘం రెండు ముఖ్యమైన ఆదేశాలు జారీ చేసింది. ఓటర్ల జాబితా నుంచి తొలగించిన పేర్ల జాబితాను, తీసివేతకు కారణాలతో సహా ప్రచురించాలని తెలిపింది. ఆధార్ కార్డును ఒక ధ్రువీకరణ పత్రంగా అంగీకరించాలని కూడా పేర్కొంది. 'సర్'ను సవాల్ చేసిన పిటిషన్లపై విచారణ ఇంకా కొనసాగు తోంది. అయితే 'సర్'కు సంబంధించి, న్యాయసమీక్ష పరిధిలోకి రాని, అంశాలు అనేకం ఉన్నాయి. ప్రత్యేక సమగ్ర సవరణ లాంటి కార్యక్రమాన్ని గతంలో ఎన్నడూ లోక్సభ, అసెంబ్లీ ఎన్నికలకు నాలుగు నెలల ముందుగా నిర్వహించలేదు. జననమరణాలు సహజం. చనిపోయిన వ్యక్తుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడం సమర్థనీయమే. డబుల్ ఓట్లు ఉన్నా, పలు నియోజకవర్గాల్లో ఓటు ఉన్నా తొలగించాల్సిందే. అందుకు ప్రజలను కూడా బధ్యులు చేయాలి. అలాగే 18 సంవత్సరాల నిండిన యువతీ యువకుల పేర్లను
ఓటర్ల జాబితాలో విధిగా చేర్చడం కూడా ముఖ్యమే. ఇకపోతే బీహార్లో ప్రత్యేక సమగ్ర సవరణ తొలిదశను కేవలం 30 రోజులలో ఎందుకు పూర్తి చేశారన్న అనుమానాలు ఉన్నాయి. ప్రత్యేక సవరణలో 64 లక్షల మంది ఓటర్ల పేర్లను జాబితాను తొలగించినట్టు ఈసీఐ వెల్లడించింది. వీరిలో 22 లక్షల మంది 'మరణించి నట్టు', 7 లక్షల మంది పలు ప్రదేశాలలో ఓటర్లుగా నమోదు చేయించు కున్నారని, 36 లక్షల మంది బిహార్ నుంచి శాశ్వతంగా వలస పోయినవారు లేదా ఎటువంటి జాడ తెలియనివారు అని ఈసీఐ పేర్కొంది. నిజంగానే ఇది నిజమైతే సుప్రీం ఆదేశాల మేరకు ఎన్నికల సంఘం వివరాలు ప్రకటించాలి. 36 లక్షల మంది బిహారీలు 'శాశ్వతంగా వేరే ప్రదేశాలకు వెళ్లిపోయారని' లేదా 'జాడ తెలియనివారు' అన్న నిర్ణయానికి ఎన్నికల సంఘం నిర్ణయించడానికి గల ఆధారాలు ఇవ్వాలి. కానీ ప్రస్తుత సవరణ తరవాత తాము ఓటు హక్కు కోల్పోతామేమోనని బిహార్లో లక్షలాది ఓటర్లు భయపడుతున్నారు. ఈ ఏడాది చివరలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో తాము ఓటేసేందుకు లేకుండా పోయిందన్న భయంలో ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఒక వరం : ఎమ్మెల్యే

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఆగస్టు 18 :**



ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు గొప్ప వరమని నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య పేర్కొన్నారు. జూపాడుబంగ్లా మండలం తుడిచర్ల కు చెందిన వీరముష్టి రమణయ్య దంపతులకు కు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వచ్చిన రూ 30,000/-రూపాయల ఆర్థిక సహాయం చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కుటుంబంలో ఒకరు అనారోగ్యం పాలైతే ఆ కుటుంబం మొత్తం కలత చెందుతుందని తెలిపారు.మీ కుటుంబాలకు కష్టం వచ్చినప్పుడు పెద్ద కొడుకులా ఉంటూ ఆదుకుంటానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆనాడు మాట ఇచ్చారని గుర్తు చేశారు.ఆ మాటను నేడు నిలబెట్టుతున్నాడని తెలిపారు.అందులో భాగంగానే అనారోగ్యం పాలైన వారికి ఆస్పత్రి ఖర్చులకోసం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చెక్కులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్,టీడీపీ నాయకులు సంపత్ కుమార్ యాదవ్, వడ్డే శంకర్,వెంకటేశ్వర్లు తదిరులు పాల్గొన్నారు.

# నేడు భూమి పూజ కార్యక్రమం

**తిరుపతి , ఉత్తేజిత ప్రతినిధి ఆగస్టు 18:**



తిరుపతి జిల్లా తలకోన శ్రీ సిద్ధేశ్వర స్వామి వారి ఆలయం పునర్నిర్మాణ పనులలో భాగంగా నేడు భూమి పూజ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ టిటిడి బోర్డు చైర్మన్ బి.ఆర్.నాయుడు, చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే పులివర్తి నాని తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..తిరుపతి జిల్లాలోని చంద్రగిరి నియోజకవర్గం లో ఎంతో ప్రసిద్ధి చెందిన తలకోన శ్రీ సిద్ధేశ్వర స్వామి వారి ఆలయ పునర్నిర్మాణ పనులు టీటీడీ బోర్డు చైర్మన్ గారి ఆధ్వర్యంలో చేసుకోవడం జరిగిందని అన్నారు. టీటీడీ నిధులతో ఆలయంతో పాటు పుష్కరిణిని కూడా సుమారు రూ.19 కోట్లతో ఆలయాన్ని పునర్నిర్మాణం చేసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. వచ్చే మహాశివరాత్రి నాటికి పనులన్నీ పూర్తి అయ్యేలా కార్యచరణ చేసుకోవడం జరిగిందని తెలిపారు. పునర్నిర్మాణానికి సంబంధించిన నిధులన్నీ సమకూర్చిన టిటిడి చైర్మన్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అన్నారు. టీటీడీ బోర్డు చైర్మన్ మాట్లాడుతూ.. ఈ బ్రహ్మాండమైనటువంటి కార్యక్రమానికి విచ్చేసి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. తలకోన విశిష్టతను చాలా సార్లు విన్నానని ఈ రోజున ప్రత్యక్షంగా చూస్తూనాన్నని అన్నారు. ఈ ప్రదేశం చాలా చూడ చక్కని కొండ కోనలు కలిగి చూపరులను ఆకట్టుకునేలా ఉందని అన్నారు. ఇక్కడ ఉన్నటువంటి సిద్ధేశ్వర స్వామి ఆలయం చాలా పురాతనమైనదని శిథిలావస్థలో ఉందని ఎమ్మెల్యే నాని టిటిడి దృష్టికి తీసుకువచ్చారని అతని విజ్ఞప్తి మేరకు ఈ అంశాన్ని టిటిడి బోర్డులో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకొని 18 నుండి 19 కోట్ల రూపాయలను ఖర్చుపెట్టి ఇక్కడ ఆలయాన్ని పునర్నిర్మించాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. అందులో భాగంగా పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. ఆలయ పునర్నిర్మాణ పనులను మంచి కాంట్రాక్టర్లకి అప్పగించామని సంవత్సరం లోపు పనులు పూర్తి చేయాలని వారికి సూచించామని అన్నారు. ఈ ఆలయాన్ని నిర్మించుకొని అందరి మన్ననలను పొందాలని భక్తులు బాగా రావాలని ఈ ప్రాంతం కూడా బాగా అభివృద్ధి చెందాలని ఆ దేవదేవుని కోరుకుంటున్నానని అన్నారు. ఈ విషయమై గౌ.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడానని ఆయన వెంటనే సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే నానికి ఏ అవసరమైనా టీటీడీ సమకూర్చాలని ఆదేశించారన్నారు. వారి ఆదేశం మేరకు ఈ రోజున ఇలాంటి బ్రహ్మాండమైనటువంటి కార్యక్రమం జరుగుతున్నదని అందుకు కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందించిన ప్రోత్సాహకం అన్నారు. ఈ ఆలయాన్ని త్వరగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోనికి తీసుకురావాలని అందుకు కావలసిన సహాయ సహకారాలు టీటీడీ తరపున అందిస్తామని తెలిపారు. ఈ ఆలయ నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నాని, కాంట్రాక్టర్ వారిని కోరుకుంటున్నాను అని అన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే మాట్లాడుతూ..

సిద్ధేశ్వర స్వామి ఆలయం 15వ శతాబ్దం నాటిది అని ఈ గుడిలో గత పాలకులు ఎందరున్నా కూడా మారుమూల ప్రాంతం అయినందున అభివృద్ధి జరగలేదని అన్నారు. కొంతమంది దాతలు సహకారంతో గోపురాలు నిర్మించారని అయినా కూడా మండలానికి చెందిన ప్రజలు ఇంకా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని 2018 ఎన్నికల సమయంలో విజ్ఞప్తి చేయగా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధి చేస్తానని మాటిచ్చానని, అందులో భాగంగా నే అధికారంలోకి వచ్చిన వెంటనే ఆలయాన్ని అభివృద్ధి చేయవలసినదిగా టీటీడీ వారి దృష్టికి తీసుకెళ్లామని వారు స్పందించి వెంటనే నేడు ఆలయ పునర్నిర్మాణ

భూమి పూజ చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. రానున్న మహాశివరాత్రి నాటికి ఆలయ పనులు అన్ని పూర్తి అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధేశ్వర స్వామి ఆలయ ఈ.ఓ రవీంద్ర రాజు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కలుగోట్ల గ్రామంలో ప్రత్తి పొలాలను మన సహాయ వ్యవసాయ సంచాలకులు,

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**
**ఎమ్మిగనూరు ఆగస్టు 18**



సోమవారం మహమ్మద్ కాద్రి గారు మరియు మండల వ్యవసాయ అధికారి, ఎమ్మిగనూరు శివశంకర్ సందర్శించడమైనది.
ఇందులో భాగంగా 1). ప్రతి పంట ముంపుకు గురైనప్పుడు పిందెలు, కాయలు రాలిపోవడం, ఆకులు ఎర్రబాడటం పడిపోవడం జరుగుతుంది నీటి ముంపుకు గురైనప్పుడు పంటచేలలో ఉన్న నీటిని తీసివేయడంతో పాటు ఎండగా ఉన్న సమయంలో పొటాషియం నైట్రేట్ 5 గ్రాములు ఒక లీటర్ నీటికి లేదా 19 గ్రాములు యూరియా లీటర్ నీటికి కలుపుకొని వారం రోజుల వ్యవధిలో మార్చి మార్చి పిచికారి చేసుకోవాలి. తర్వాత ఎకరాకు 30 కిలోల యూరియా 20 కిలోల పొటాషియం పైపాటగా వేసుకోవాలి తర్వాత అంతర సేద్యం చేసుకోవాలి. దీనివల్ల పొలం త్వరగా ఆరడంతో పాటు వేరు వ్యవస్థకు ఆక్సిజన్ లభ్యం అవుతుంది ఇటువంటి వాతావరణం పరిస్థితుల్లో వేరుకుళ్ళు తెగులు కాయ కుళ్ళు తెగులు ఎక్కువగా ఆశించి పంటలకు నష్టాన్ని కలగజేస్తాయి కనుక వేరుకుళ్ళు తెగులు నివారణకు పొలంలో నీరు తీసిన తర్వాత మూడు గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ 1 లీటర్ నీటి కలిపి తెగులు సోకిన పాదుల చుట్టూ వేరు తడిచేలా పోయాలి, కాయ కుళ్ళు తెగులు నివారణకు ఒక లీటర్ నీటికి 100 గ్రాముల. స్టెప్టోసైక్లిన్ మరియు 3 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ కలిపి 2 నుంచి 3 సార్లు పిచికారి చేసుకోవాలి.
2). మిరపలో అధికంగా నీరు ఉన్న పొలాలలో 10 గ్రాముల 19:19:19 లీటర్ నీటికి కలుపుకొని మరియు పొటాషియం నైట్రైట్ 10 గ్రాముల లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలి. నారు కుళ్ళు మొదలు తెగులుకు కార్బన్డిజం 1 గ్రాము లేదా మ్యాంగోజెబ్ 2 గ్రాములు లేదా కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు లీటర్ నీటి కలిపి మొదలుతడిచేలాగా పిచికారి చేయాలి.
3). వేరుశనగ.-కోతకు సిద్ధంగా వేరుశనగ పంటను వర్షాలకు ముందు పీకరాదు. పీకన పూర్తిగా ఆరిన పంటలను తుఫాను వాతావరణ నేపథ్యంలో కుప్పలు వేసేటప్పుడు చెట్లపై టార్పాలిన్ కప్పి కుప్పలు వేసుకోవడం వల్ల నష్టాన్ని నివారించుకోవచ్చు, కాయలు రంగు మారి తడిచినట్లయితే పచ్చి కాయలుగా అమ్ముకోవడం వల్ల నష్టాన్ని కొంతవరకు తగ్గించుకోవచ్చు.4). పొలం గట్ల చుట్టూ వయ్యారిభామ/కాంగ్రెస్ గడ్డిని లేకుండా చూసుకోవాలి దీనివల్ల పంటలకు వైరస్ వ్యాప్తి చెందుతుంది విధిగా అందరూ తప్పకుండా పొలం చుట్టూ వయ్యారి భామను/ కాంగ్రెస్ గడ్డలు లేకుండా చూసుకుంటే చాలా వరకు వైరస్ ను తగ్గించుకోవచ్చు

మదనపల్లి శివశంకర్.

## బ్లాసోమ్ కిడ్జ్ స్కూల్ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**విద్యార్థి కీ కాలు విరిగి 15 రోజులు కావుస్తున్న పట్టించుకోని స్కూల్ యాజమాన్యం**

**డిప్యూటీ డిఈఒ కీ వినతిపత్రం అందచేసిన ఆర్ యూఎస్ ఎఫ్, ఆర్ పి ఎస్ ఎఫ్ నాయకులు**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఆగస్టు 18 సోమవారం స్థానిక పట్టణంలో ఉన్న బ్లాసోమ్ కిడ్జ్ స్కూల్ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి, స్కూల్ ని సిజ్ చేయాలి ఆర్ యూ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్, ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది డిప్యూటీ డిఈఒ వెంకటరామిరెడ్డి కి వినతిపత్రం అందచేసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్లాసోమ్ కిడ్జ్ స్కూల్ లో గత 15 రోజులు క్రితం ఒకటవ తరగతి చదువుతున్న విద్యార్థి కింద పడి కాలు యొక్క ఎముకలు విరగడం జరిగింది, స్కూల్ యాజమాన్యం తండ్రి కీ కాల్ చేసి మీ అబ్బాయ్ కింద పడినాడు అని తీసుకెళ్లండి అని అయన స్కూల్ కీ రావడానికి దాదాపు 40 నిముషాలు పడుతుంది మీరు హాస్పిటల్ తీసుకెళ్లండి అని చెప్పగా అప్పటి వరకు విద్యార్థి ని స్కూల్ లోనే పెట్టి తండ్రి వచ్చిన తరువాత స్వయంగా విద్యార్థి తండ్రి ఆసుపత్రి తీసుకెళ్లగా డాక్టర్స్ విద్యార్థి కాలు మూడు ముక్కలు విరిగింది అని కర్నూలు తీసుకెళ్లండి అని చెప్పగా అక్కడ కూడా విద్యార్థి చిన్న వయసు అని ఆపరేషన్ చేస్తే చాలా ఖర్చు అవుతుంది అని డాక్టర్స్ తెలిపారు. దీంతో చేసిదే ఏమి లేక చివరికి నాటు కట్టు ద్వారా చికిత్స అందిస్తున్నారు ఈ విషయం పై స్కూల్ యాజమాన్యం ని సంప్రదించగా మాకు ఎటువంటి సంబంధం లేదు అని వారు నిర్లక్ష్యం సమాధానం ఇవ్వడం జరిగింది. విద్యార్థి చికిత్స కు లక్షలు కూడుకున్న పని అని విద్యార్థి తండ్రి తీవ్ర మనోవేదన కు గురయ్యాడు. చేసేది ఏమి
లేక చివరికి విద్యార్థి తండ్రి విద్యార్థి సంఘా లైన మా దగ్గరకు సంప్రదించండ జరిగింది అని కానీ విద్యార్థి సంఘాలు కూడా స్కూల్ యాజమాన్యం కీ కాల్ చేయగా వారు నిర్లక్ష్యం గా సమాధానం ఇస్తున్నారు అని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. అనంతరం సానుకూలంగా స్పందించినా డిప్యూటీ డిఈఒ విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటాం అని హామీలు ఇవ్వడం జరిగింది.

## సాగునీటి పెండింగ్ ప్రాజెక్టులు ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణం మరియు గురు రాఘవేంద్ర ప్రాజెక్టు లు పూర్తి చేయాలి వ్యవసాయ పొలాలకు పూర్తిగా సాగునీరు అందించాలి అని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు ఆగస్టు 18 సోమవారం ఒంగోలులో ఆగస్టు 23 నుండి 25 వరకు జరుగు 28వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ గోడపత్రికలు విడుదల చేయడం జరిగినది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్ సిపిఐ మండల కార్యదర్శి గిడ్డయ్య లు మాట్లాడుతూ జిల్లాలో సాగు నీటి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంత వ్యవసాయాన్ని మెరుగుపరచి కరువు బారి నుండి కాపాడాలని వలసలు నివారించాలని కోరారు అదేవిధంగా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు నెలకొల్పి వ్యవసాయ కూలీలను కార్మికులను ఆదుకోవాలని వారు తెలిపారు మరియు జిల్లా సమగ్ర అభివృద్ధికి 20 కోట్లు నిధులు కేటాయించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు ఆగస్టు 23 నుండి 25 వరకు ఒంగోల్లో జరుగు 28వ రాష్ట్ర మహాసభలకు జిల్లా నలుమూలల నుండి రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐటి యూసి కార్యదర్శి విజయేంద్ర రైతు సంఘం తాలూకా కార్యదర్శి శాంతప్ప నాగన్న రామలింగడు ముని వీరేష్ పాండు బంగారి తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు

## బంగారు కుటుంబాలకు వైద్యులు మార్గదర్శకులు కావాలి.

**తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, ఆగస్టు 18.**




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 లో బంగారు కుటుంబాలకు వైద్యులు అందరూ మార్గదర్శకులు కావాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య వైద్యులకు పిలుపునిచ్చారు. ఆదివారం రాత్రి ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఆప్నా నిర్వహించిన సి.ఎం.ఈ. కార్యక్రమంలో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలు లేని సమాజాన్ని ఏర్పాటు చేయడం కోసం పి4 ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వైద్యో నారాయణ హరి అన్న నానుడిని నిజం చేస్తూ వైద్యులు అనేక సేవలు అందిస్తున్నారని అన్నారు. అదే విధంగా వైద్యులు ముందుకు వచ్చి బంగారు కుటుంబాలకు అండగా నిలిచి ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలని, పేదల జీవితాల్లో వెలుగులు నింపాలని అన్నారు. ఇందుకు స్పందించిన వైద్యులు ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఆప్నా సంయుక్తంగా ఈ కార్యక్రమంలో భాగస్వాములపై బంగారు కుటుంబాలకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నగర అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఆర్.రెడ్డి, ఆప్నా అధ్యక్షులు డాక్టర్ రవి రాజు, డాక్టర్ వెంగమ్మ, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ జనార్దన్, డాక్టర్ ఆశాలత, డాక్టర్ వెంకటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 238 అర్జీలు



పి జి ఆర్ ఎస్ లో వచ్చిన ఆర్జీలకు మొదటి ప్రాధాన్యతతో పరిష్కారం చూపాలి

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,ఆగస్టు 18**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపి మానవతా దృక్పదంతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయమునకు మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు వేసవి దృష్ట్యా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన పిజిఆర్ఎస్ పరిష్కార వేదిక ఆవరణంలో వారు కూర్చోడానికి వీలుగా కుర్చీలు, వైద్య ఆరోగ్య శాఖ వారిచే వైద్య శిబిరం, త్రాగునీటి సౌకర్యం, సుదురా ప్రాంతాల నుండి వచ్చు వారికి టి, కాఫీ ఏర్పాటు చేసి వచ్చిన అర్జీదారులకు అందించి ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారియొక్క సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓ లు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. ఈ సందర్భంగా పీజిఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్. శుభం బన్సల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్రరెడ్డి, శివశంకర్ నాయక్, సుధారాణి, రోజ్ మాండ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదు చేసి అర్జీదారులకు రసీదులు అందించారు.

**శాఖల వారీగా అర్జీల వివరాలు :**

రెవెన్యూ -130, పంచాయతీ రాజ్ -30, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ -15, హోం శాఖ -13, సివిల్ సప్లైస్ -2, స్కూల్ ఎడ్యుకేషన్ -3, రూరల్ పావర్టీ-1, విద్యుత్ శాఖ- 3, ఏ పి ఎస్ డబ్ల్యు ఆర్ ఇ ఐ ఎస్ - 2, ఏపీఐఐసి-1, సోషల్ వెల్ఫేర్-1, ఎడ్యుకేషన్ -3, సర్వే ల్యాండ్ రికార్డ్స్- 6, విభిన్న ప్రతిభావంతుల శాఖ -1, సచివాలయ శాఖ -1, ఆర్టీసీ -1, జల వనరుల శాఖ -3, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ -4, రూరల్ డెవలప్మెంట్-2,జాతీయ రహదారులు-1, అటవీ శాఖ- 1, సమగ్ర శిక్షా అభియాన్ -2, మెప్మా -2, పబ్లిక్ హెల్త్ - 3, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ - 2, కార్మిక శాఖ -2, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ -2, టి టి డి - 1, మొత్తం 238 అర్జీలు రావడం జరిగిందని సంబంధిత అధికారులు వచ్చిన అర్జీల పై దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరైన వివిధ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## కన్నుల పండుగల శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**

**త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో రెండు రోజులపాటు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు.**

**పల్లకిలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీకృష్ణుడు.**

మండల కేంద్రమైన తుగ్గలిలోని రామాలయం వీధి నందు శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో రెండు రోజులపాటు శ్రీ కృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగల నిర్వహించారు.కృష్ణాష్టమి వేడుకలలో భాగంగా ఉదయాన్నే పూజా మండపంలో శ్రీకృష్ణుని ప్రతిమలకు పూలతో చక్కగా అలంకరించి భక్తిశ్రద్ధలతో ప్రజలు పూజలను నిర్వహించారు.అనంతరం భగవద్గీతను పఠనం చేస్తూ విలువైన సందేశాలను వారు [illegible] వివరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. శ్రీకృష్ణుని దర్శనానికి విచ్చేసిన భక్తుల కొరకు ప్రబోధా సేవ సమితి సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.అన్నదాన కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం నుండి శ్రీకృష్ణుడిని పల్లకిలో ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ పురవీధుల్లో భక్తుల దర్శనార్థం శ్రీకృష్ణుని ప్రతిమను ఊరేగించారు.ఈ ఊరేగింపు కార్యక్రమంలో భక్తులు తీర్థ ప్రసాదాలను స్వీకరించి శ్రీకృష్ణుని పల్లకి సేవ కార్యక్రమంలో పెద్ద ఎత్తున



పాల్గొన్నారు.తుగ్గలి గ్రామంలో నిర్వహించిన ఊరేగింపు కార్యక్రమంలో ప్రబోధా సేవా సమితి సభ్యులు,చిన్నారులు నృత్య ప్రదర్శన చేస్తూ పలువురుని ఆకర్షించారు.ఈ కార్యక్రమంలో ప్రబోధ సేవా సమితి సభ్యులు చంద్రశేఖర్, వెంకటేష్,చెన్నయ్య,నిరంజన్,ధను,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మూసీ ప్రక్షాళనకు భారీగా నిధులు..

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ నది ప్రక్షాళనకు చర్యలు వేగవంతం చేస్తోంది. దీనిలో భాగంగా ప్రస్తుతం నదిలో పేరుకుపోయిన చెత్తను తొలగించడమే కాక.. ఆక్రమణలను కూడా తొలగిస్తున్నారు. ఇదిలా ఉంటే.. మూసీ ప్రక్షాళనకు భారీగా నిధులు ఇచ్చేందుకు ఓ బ్యాంకు ముందుకు వచ్చింది. ఏకంగా 4100 కోట్ల రూపాయలు మంజూరు చేసేందుకు ఆమోదం తెలిపింది. దశల వారీగా ఈ మొత్తాన్ని విడుదల చేస్తామని వెల్లడించింది. మూసీ ప్రక్షాళనతో భాగ్యనగరం రూపు రేఖలు మారబోతున్నాయి అంటున్నారు.

రేవంత్ సర్కార్ మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది. ఇప్పటికే పనుల్లో వేగం పెంచింది. దీనిలో భాగంగా నదిలో ఉన్న నిర్మాణాలను తొలగించారు. ప్రస్తుతం మూసీ నదిలో పేరుకుపోయిన చెత్తను తొలగించే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. మూసీ ప్రక్షాళనను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు అవకాశం లభించింది. ఈ కార్యక్రమానికి భారీగా నిధులు ఇచ్చేందుకు ఓ బ్యాంకు ముందుకు వచ్చింది. మూసీ ప్రక్షాళనకు సుమారు 4100 కోట్ల రూపాయలు ఇచ్చేందుకు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) ఆమోదం తెలిపింది. ఈమొత్తాన్ని దశల వారీగా అందిస్తామని వెల్లడించింది. కొన్ని రోజుల క్రితం ఏడీబీ బృందం హైదరాబాద్‌లో పర్యటించింది. మూసీ ప్రక్షాళన గురించి వివరాలు అడిగి తెలుసుకుంది.

ఈ క్రమంలో మూసీ ప్రక్షాళన కోసం నియమించిన మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్డీసీఎల్) అధికారులు ఏడీబీ బృందానికి మూసీ ప్రక్షాళనతో పాటుగా చేపట్టబోయే పర్యావరణ కార్యక్రమాల గురించి కూడా వివరించారు. దీంతో ఏడీబీ మూసీ ప్రక్షాళనకు నిధులు విడుదల చేసేందుకు ఆమోదం తెలిపింది. మూసీ ప్రక్షాళనలో భాగంగా ఈ నదికి ఇరువైపులా రోడ్లు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయబోతున్నారు. అలానే మూసీ నదిలో వరద నీరు, డ్రైనేజీ నీరు.. రెండింటిని వేరు చేసేందుకు ఇంటర్ సెప్టర్ ఛానెల్ నెట్‌వర్క్ నిర్మించబోతున్నారు.

ఈ ఛానెళ్ల ద్వారా మురుగునీటిని నది పొడవునా నిర్మించే ఎస్టీపీలకు చేరుస్తారు. ఇప్పటికే ఎంఆర్డీసీఎల్ అధికారులు రూ. 5,863 కోట్లతో ఒక నివేదిక తయారు చేశారు. దీన్ని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ అఫైర్స్ (డీఈఏ)కు పంపించారు. 2 నెలల క్రితమే డీఈఏ స్క్రీనింగ్ కమిటీ దీన్ని ఆమోదించింది.

ఒకప్పుడు మూసీ నది హైదరాబాద్ ప్రజలకు త్రాగునీరు అందించేంది. కానీ ఇప్పుడది అడ్డమైన చెత్తకు, డ్రైనేజీ వాటర్‌కు కేంద్రంగా మారింది. అనేక ప్రాంతాల నుంచి ప్రవహిస్తూ వస్తోన్న మురుగునీరు నేరుగా మూసీ నదిలో కలుస్తోంది. ఈక్రమంలో రేవంత్ సర్కార్ మూసీ ప్రక్షాళనకు నడుం బిగించింది. ఈ ప్రాజెక్టుకు దక్షిణ కొరియాలోని హన్ నదిని స్ఫూర్తిగా తీసుకున్నారు.. కొన్ని నెలల క్రితం అధికారులు సియోల్ వెళ్లి హన్ నదిని పరిశీలించి వచ్చారు. దాని మాదిరే మూసీని కూడా ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నారు.

ఈ ప్రాజెక్టులో భాగంగా మొదటగా మూసీలోని ఆక్రమణలను తొలగిస్తున్నారు.ఈ ప్రాజెక్టుకు దాదాపు రూ. లక్ష కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు. కొన్ని పనులు ప్రభుత్వ డబ్బుతో.. మరి కొన్ని పనులు పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో చేస్తారు. మూసీ ప్రక్షాళనలో భాగంగా తూర్పున ఔటర్ రింగ్ రోడ్డు గౌరెల్లి నుంచి..నార్సింగి వరకు 55 కిలోమీటర్ల మేర మూసీని అభివృద్ధి చేయడానికి ప్రణాళిక రూపొందించారు. మూసీ నదిని ప్రక్షాళన చేయడమే కాక దీని చుట్టుపక్కల అనేక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది.

# థియేటర్‌లోకి వరద.. ఆగిపోయిన కూలీ

తెలంగాణ: రాష్ట్ర వ్యాప్తంగా జోరు వాన కరుస్తోంది. ఎక్కడ చూసినా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. హైదరాబాద్ వంటి నగరాల్లో ట్రాఫిక్‌తో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అయితే వరదల కారణంగా ఓ థియేటర్‌లోకి వర్షపు నీరు వచ్చి చేరింది. దీంతో ఈ థియేటర్‌లో ప్రదర్శించే సినిమా ఆగిపోయింది. ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి. ప్రజలు బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. ఎడతెరిపిలేని వానల కారణంగా వాగులు, వంకలు పొంగి పొర్లాయి. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయం అయ్యాయి. ఈ వర్షాల ప్రభావం సినిమా హాళ్లపైనా పడింది. ఆదిలాబాద్ పట్టణంలోని ఒక థియేటర్‌లోకి వరద నీరు చేరడంతో సినిమా ప్రదర్శనను నిలిపివేయాల్సి వచ్చింది. లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు రాబడుతోంది. ఆదిలాబాద్ పట్టణంలోని నటరాజ్ సినిమా థియేటర్‌లో 'కూలీ' సినిమా ప్రదర్శన చూసేందుకు పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. కానీ, భారీ వర్షాల వల్ల థియేటర్‌లోకి వరద నీరు పోటెత్తింది. దీంతో సినిమా ప్రదర్శనను నిలిపివేయాలని నిర్వాహకులు నిర్ణయించారు. దీనివల్ల సినిమా చూసేందుకు వచ్చిన ప్రేక్షకులు నిరాశకు గురయ్యారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

**అధికారుల హెచ్చరికలు..**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గత రాత్రి నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలోని తాంసీలో 16.7 సెంటీమీటర్ల వర్షపాతం, మంచిర్యాల జిల్లాలోని కన్నెపల్లిలో 14 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. కడెం ప్రాజెక్టులోకి కూడా వరద ప్రవాహం కొనసాగుతోంది. అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని హెచ్చరికలు జారీ చేశారు.

# కేవలం రూ.20లకే.. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోవచ్చు..

హైదరాబాద్: శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లాలంటే వాహనాన్ని బట్టి దాదాపు రూ.600 నుంచి రూ.1900 వరకు ఖర్చు అవుతుంది. వాహనం ఏదైనా.. ఛార్జీ మాత్రం ఎక్కువగానే ఉంటాయి. అయితే ఈ ధరలు అధికంగా ఉన్నా అవసరం ఉన్నవారు కచ్చితంగా వెళ్తున్నారు. అయితే ప్రభుత్వం ఈ చిన్న పని చేస్తే అక్కడ నుంచి కేవలం రూ.20లకే శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకోవచ్చు. అదెలా సాధ్యం అనుకుంటున్నారా..? అయితే ఈ విషయాలు తెలుసుకోవాల్సిందే.

హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లాలంటే ప్రయాణికులకు భారీగా ఖర్చు అవుతోంది. ప్రైవేట్ క్యాబ్‌లో వెళ్తే కనీసం రూ.700 నుంచి రూ.1,900 వరకు, ఆర్టీసీ బస్సులో వెళ్తే రూ.350 వరకు ఛార్జీలు చెల్లించాల్సి వస్తోంది. అయితే.. కేవలం రూ.20 టికెట్‌తోనే విమానాశ్రయానికి చేరుకునే అవకాశం ఉన్నా.. ఆ ప్రాజెక్ట్ మాత్రం ఇంకా పట్టాలెక్కలేదు. దీనికి కారణం ఉందానగర్ నుంచి విమానాశ్రయం వరకు కేవలం 6 కిలోమీటర్ల ట్రాక్ నిర్మాణం నిలిచిపోవడమే.

సికింద్రాబాద్ నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లడానికి ఒక వ్యక్తికి సాధారణంగా దాదాపు రూ.1000 ఖర్చు అవుతుంది. ఈ ఖర్చు సామాన్య ప్రజలకు చాలా ఎక్కువ. ఉందానగర్ నుంచి ప్రైవేట్ వాహనాల్లో వెళ్లినా.. అధికంగా ఛార్జీలు వసూలు చేస్తున్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా, దక్షిణ మధ్య రైల్వే ఫలక్‌నుమా నుంచి ఉందానగర్ వరకు ఎంఎంటీఎస్ రెండో దశలో భాగంగా ట్రాక్ నిర్మించి,




దాన్ని విమానాశ్రయానికి అనుసంధానించాలని ప్రణాళిక వేసింది. ఈ మొత్తం ప్రాజెక్టుకు 2014లో రూ.180 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. ఉందానగర్ వరకు పనులు పూర్తయినా.. విమానాశ్రయానికి మిగిలిన 6 కిలోమీటర్ల ట్రాక్‌కు జీఎంఆర్ సంస్థ అభ్యంతరం చెప్పడంతో పనులు నిలిచిపోయాయి.

జీఎంఆర్ సంస్థ భవిష్యత్తులో భూముల అవసరం ఉంటుందని, రైల్వే స్టేషన్ నిర్మిస్తే సమస్యలు వస్తాయని వాదించడంతో ప్రాజెక్ట్ ఆగిపోయిందని దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. అయితే.. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే.. ప్రజలు సులభంగా, తక్కువ ఖర్చుతో విమానాశ్రయానికి చేరుకోవచ్చు. ఢిల్లీలో సబర్బన్ రైలు నేరుగా విమానాశ్రయానికి అనుసంధానమై ఉన్నట్లుగానే, ఇక్కడ కూడా అలాంటి సౌకర్యం ఉండాలని ప్రయాణికులు కోరుతు న్నారు. ప్రజల సమస్యల దృష్ట్యా, ఈ ప్రాజెక్ట్‌ను తిరిగి ప్రారంభించి, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వం, రైల్వే అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతు న్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయి తే, హైదరాబాద్ నగరంలో ప్రజా రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడుతుంది.

దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో శ్రీధర్ మాట్లాడుతూ.. "ఎంఎంటీఎస్ రెండో దశలోనే శంషాబాద్ విమానాశ్రయానికి రైలు మార్గం నిర్మించాలని మా విభాగం ప్రణాళికలు రచించింది. ప్రయాణికులు రైలు దిగి నేరుగా విమానం ఎక్కేలా, ఉందానగర్ నుంచి విమానాశ్రయం వరకు ట్రాక్ నిర్మించాలని మేము ప్రతిపాదించాం. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే ప్రజలకు విమానాశ్రయానికి చేరుకోవడం చాలా సులభం అవుతుంది.

# 12 సంవత్సరాల తర్వాత ఆ ఉద్యోగాల భర్తీకి చర్యలు

తెలంగాణ: ఉద్యోగాల భర్తీ, నోటిఫికేషన్ల జారీ కోసం తెలంగాణలో నిరుద్యోగులు గత కొంతకాలంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. తక్షణమే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని.. దాని ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ.. ధర్నాలు, ఆందోళనలు చేపట్టారు. ఈక్రమంలో పంద్రాగస్టు కానుకగా తెలంగాణ పోలీస్ బోర్డు.. ఓ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ఇక రాష్ట్రంలో వరుసగా నోటిఫికేషన్లు విడుదలవుతాయని నిపుణులు చెబుతున్నారు. అందుకు తగ్గట్టుగానే మరో డిపార్ట్‌మెంట్‌లో పోస్టుల భర్తీకి అధికారులు సిద్ధం అవుతున్నారు. దాదాపు 12 ఏళ్ల తర్వాత ఆ పోస్టులను భర్తీ చేయబోతున్నారు. ఆ వివరాలు..

తెలంగాణలో త్వరలోనే 1,500 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయబోతున్నారు. ఇంతకు ఈ ఉద్యోగాలు ఏ శాఖలో అంటే... తెలంగాణ ఆర్టీసీలో. సుమారు 12 ఏళ్ల తర్వాత ఆర్టీసీలో కండక్టర్ పోస్టుల భర్తీకి ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో 1,500 కండక్టర్ పోస్టుల భర్తీకి అనుమతించాల్సిందిగా కోరుతూ.. ఆర్టీసీ యాజమాన్యం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. సుమారు 12 సంవత్సరాలుగా అంటే.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడక ముందు నుంచే.. అనగా 2013 నుంచే ఆర్టీసీలో కండక్టర్ పోస్టులను భర్తీ చేయడం లేదు. దీంతో సిబ్బంది




కొరతతో ఆర్టీసీ ఇబ్బందులు పడుతోంది.

ఈక్రమంలో త్వరలోనే ఆర్టీసీలో కండక్టర్ పోస్టులను భర్తీ చేయాలని అధికారులు ఆలోచిస్తున్నారు. పుష్కర కాలం తర్వాత అనగా 12 ఏళ్ల తర్వాత ఉద్యోగాల భర్తీ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆర్టీసీలో 1,500 కండక్టర్ పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వం నుంచి అనుమతి రావాల్సి ఉంది. దీనికి సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ వెంటనే మొదలవుతుంది అంటున్నారు. ఆర్టీసీలో కండక్టర్ల కొరత తీవ్రంగా ఉంది. ఇప్పటికే కొన్ని రూట్లలో తాత్కాలిక కండక్టర్లను నియమించుకుంటున్నారు. మరికొన్ని రూట్లలో డ్రైవర్లే కండక్టర్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. దీనికి కారణం సంస్థలో రిటైర్ అవుతోన్న ఉద్యోగుల సంఖ్య భారీగా పెరగడమే. 2014-15లో ఉద్యోగుల సంఖ్య 56,740 ఉండగా, 2025 జూన్ నాటికి ఆ సంఖ్య 39,652కి పడిపోయింది. అంటే ఈ పదేళ్ల కాలంలో దాదాపు 30 శాతం మంది ఉద్యోగులు తగ్గారు. దీని వల్ల ప్రస్తుతం సర్వీసులో ఉన్న ఉద్యోగులపై అధిక పని భారం పడుతోంది. ముఖ్యంగా ఆర్టీసీలో కండక్టర్ల కొరత ఎక్కువగా ఉంది.

సిబ్బంది కొరత కారణంగా దూర ప్రాంతాలకు వెళ్లే సూపర్ లగ్జరీ, ఏసీ, డీలక్స్ బస్సులను ఒకే మనిషితో నడిపేలా మార్పులు చేశారు. తాజాగా ఈ జాబితాలోకి ఎక్స్‌ప్రెస్ బస్సులను కూడా చేర్చారు. కొన్ని రూట్లలో కండక్టర్లు బస్టాండ్లలోనే ఉంటూ అక్కడే టికెట్లు ఇస్తున్నారు. ఇంతకుముందు ప్రభుత్వం ఆర్టీసీలో 3,035 పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చింది. వీటిల్లో డ్రైవర్లు సహా మొత్తం 11 విభాగాలతో కలిపి 3,035 పోస్టుల భర్తీకి సర్కార్ సంవత్సరం క్రితమే ఆమోదం తెలిపింది. అయితే కొన్ని కారణాల వల్ల ఆ ప్రక్రియ ఆలస్యమైంది. అది పూర్తయిన తర్వాత కండక్టర్ల నియామకంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందా.. లేదా అన్ని పోస్టులను కలిపి ఒకేసారి భర్తీ చేస్తుందా అనేది చూడాలి. దీనిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

# ఆగస్టు 18న బంద్..

తెలంగాణ: ఉద్యమాలకు పురిటిగడ్డ అయిన తెలంగాణలో తాజాగా మరో కొత్త ఉద్యమం పురుడు పోసుకుంటుంది. ఈక్రమంలో ఆగస్టు 18న బంద్‌కు పిలుపునిచ్చారు. ఇంతకు ఇది ఏం ఉద్యమం.. బంద్‌కు పిలుపునిచ్చింది ఎవరంటే.. ప్రస్తుతం తెలంగాణలో మార్వాడీ గో బ్యాక్ నినాదం తెగ వైరల్ అవుతోంది. రాష్ట్రంలో మార్వాడీల పెత్తనం ఎక్కువైందని.. వారంతా కుమ్మక్కయి స్థానికులకు ఉపాధి లేకుండా చేస్తున్నారని ఆరోపిస్తూ.. మార్వడీ గో బ్యాక్ అంటూ నినదిస్తున్నారు. ఈ ఉద్యమం తెర మీదకు రావడానికి ప్రధాన కారణం.. కొన్ని రోజుల క్రితం గోరేటి రమేష్ అనే వ్యక్తి మార్వాడీల దోపిడీని వివరిస్తూ పాట పాడారు. అందుకు గాను పోలీసులు అతడిని అరెస్ట్ చేయడంతో ఇది కాస్త తీవ్ర రూపం దాల్చింది. ఇక తాజాగా మార్వడీలకు వ్యతిరేకంగా మొదలైన మార్వాడీ గో బ్యాక్ ఉద్యమం తీవ్ర రూపం దాల్చింది. అలానే ఉద్యమానికి మద్దతుగా.. ఈ నెల 18న స్థానిక వ్యాపారులు ఆమన్‌గల్ బంద్ చేయాల ని పిలుపునిచ్చారు. ప్రజలు బంద్‌కు సహక రించాలని పిలుపునిచ్చారు.

స్థానికులు ఎవరైనా.. మన దగ్గర ఏవైనా షాపులు పెట్టుకుంటే.. ఇక్కడి వారికే ఉపాధి అవకాశాలు కల్పిస్తారు. అదే మార్వాడీలు.. వారి దుకాణాల్లో మాత్రం తమ వాళ్లకే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని ఆరోపిస్తు న్నారు. దీనివల్ల స్థానికులు ఉపాధి కోల్పోతు న్నారని తెలిపారు. అలానే ఇక్కడ వ్యాపారం చేసుకునే హోల్‌సేల్ మార్వాడీ వ్యాపారులు.. మార్వాడీ దుకాణదారులకు తక్కువ రేటుకు అమ్ముతుండగా.. స్థానికులకు మాత్రం అధిక ధరలకు సరుకులు అంటగడుతున్నారని ఆరోపించారు. అందుకే వీరి ఆగడాలకు వ్యతిరేకంగా నిరసన తెలపడం కోసం ఆగస్టు 18న ఆమనగల్లు వ్యాపారులు బంద్‌కు పిలుపునిచ్చారు. ప్రజలంతా తమకు సహ కరించి.. మద్దతివ్వాలని కోరుతున్నారు. అయి తే బండి సంజయ్, రాజాసింగ్ వంటి బీజేపీ నేతలు మాత్రం మార్వాడీలకు మద్దతుగా నిలుస్తు న్నారు. దీనిపై బండి సంజయ్ మాట్లాడుతూ.. మార్వాడీ గో బ్యాక్ పేరుతో హిందూ సమాజాన్ని చీల్చే కుట్రలు జరుగు తున్నాయని ఆరోపించారు. అంతేకాక మార్వా డీ గో బ్యాక్ అంటే.. తాము డ్రైక్లీనింగ్, మట న్ దుకాణాలుపేరుతో ఒక వర్గం వారు నిర్వహించే కుల వృత్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అలానే రోహింగ్యాలకు వ్యతిరేకంగా నిరసన లు, ఆందోళనలు తీవ్రతరం చేస్తామన్నారు.

# రెండురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు

తెలంగాణ:బంగాళాఖాతంలో ఏర్పగాన అల్పపీడనం కారణంగా తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తు న్నాయి. శుక్రవారం రాత్రి నగరంలో వాన దంచి కొట్టింది. ఇదిలా ఉంటే వాతావరణ శాఖ తెలంగా ణకు కీలక హెచ్చరికలు జారీ చేసింది. మరో వారం రోజుల పాటు ఇలానే వర్షాలు కురుస్తాయని తెలిపింది. అలానే ఈ శని, ఆదివారాల్లో తెలంగాణ వ్యాప్తంగా కుండపోత వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేయబడింది. గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు.

ఆగస్టు 15 అంటే శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కాస్త శాంతించిన వరుణుడు.. రాత్రి విరుచుకుపడ్డాడు. శుక్రవారం రాత్రి 9 గంటల నుంచి వాన దంచికొట్టింది. బంగాళాఖా తంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగానే రెండు తెలుగు రాష్ట్రాల్లో వానలు దంచికొడుతున్నాయని అధికారులు చెబుతున్నారు. ఈక్రమంలో వాతావరణ శాఖ అధికారులు తెలంగాణకు కీలక అలర్ట్ జారీ చేశారు. రాష్ట్రంలో వారం రోజులు పాటు వర్షాలు కురుస్తాయని.. అలానే నేడు, రేపు అనగా శని, ఆదివారాలు రెండు రోజుల పాటు రాష్ట్రంలో కుండపోత వానలు కురిసే అవకాశం ఉంది అంటున్నారు. మరో 5 రోజులపాటూ.. రెండు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశంం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అలానే గంట కు 40-50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తా యని వెల్లడించింది. నేడు, రేపు అనగా శని, ఆది వారాల్లో తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షా లు కురిసే అవకాశం ఉండటంతో.. వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

సంగారెడ్డి, జనగాం, వికారాబాద్, జగిత్యాల, భద్రాద్రి కొత్తగూడెం, రాజన్న సిరిసిల్ల, హన్మకొండ, కరీంనగర్ జిల్లాలలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. అలానే ఈ రెండు రోజుల తెలంగాణలోని అన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ చెప్పుకొచ్చింది. కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. శుక్రవారం రాత్రి హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. సికింద్రా బాద్, ప్యాట్నీ, మేడ్చల్, జీడిమెట్ల, పటాన్‌చెరు, కూకట్‌పల్లి, తిరుమలగిరి, బాలానగర్, జగద్గిరిగుట్ట, జవహర్‌నగర్ వంటి ప్రాంతాల్లో



అత్యధిక వర్షపాతం నమోదైంది. రోడ్లపైకి భారీ ఎత్తున వరదనీరు చేరడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. నగరవాసులకు అధికారు లు కీలక హెచ్చరికలు జారీ చేశారు. నగరంలోని రహదారులపై ఉన్న గుంతలు, మ్యాన్‌హోల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని.. మరీ ముఖ్యంగా రాత్రి వేళల్లో మరింత జాగ్రత్త అవసరం అని తెలిపారు. నగరంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటం తో.. హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడే అవకాశం ఉంద ని.. తగ్గట్టుగా ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.

# ఉద్యోగాలతో పాటుగా రూ.రూ.1.55 కోట్లు

తెలంగాణ: ట్రాన్స్‌జెండర్లకు మద్దతుగా నిలిచి.. వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు జీహెచ్ఎంసీ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం సహకారంతో.. సుమారు 155 మంది ట్రాన్స్‌జెండర్లకు స్వయం ఉపాధి పొందే అవకాశం కల్పించడం కోసం బ్యాంకుల వద్ద నుంచి రూ.1.55 కోట్ల రుణాలను అందజేసింది. ఇదేకాక మరో నలుగురు ట్రాన్స్‌జెండర్లకు గ్రాఫిక్ డిజైన్‌లో ఉచితంగా శిక్షణ ఇప్పించి, ఉద్యోగ నియామక పత్రాలను అందజేసింది.

జీహెచ్ఎంసీ కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీని ద్వారా సమాజంలో వివక్షకు గురైన ట్రాన్స్‌జెండర్లకు అండగా నిలిచేందుకు ముందుకు వస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు.. పలు ప్రభుత్వ విభాగాలు ట్రాన్స్‌జెండర్లకు ఉపాధి అవకాశాలు, ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు వస్తున్నాయి. దీనిలో భాగంగా ప్రస్తుతం జీహెచ్ఎంసీ ట్రాన్స్‌జెండర్లకు ఉపాధి కల్పించడమే కాక.. స్వయం ఉపాధి పొందేందుకు రుణాలు కూడా మంజూరు చేసేందుకు ముందుకు వచ్చింది. తాజాగా వారికి రూ. 1.55 కోట్ల రుణాలు ఇప్పించింది.

ట్రాన్స్‌జెండర్లకు అండగా నిలిచేందుకు జీహెచ్ఎంసీ ముందుకు వచ్చింది. ఇందుకోసం ఒక సంస్థతో కలిసి 155 మంది ట్రాన్స్‌జెండర్లకు పలు అంశాల్లో శిక్షణ అందించింది. ఇలా ట్రైనింగ్ పొందిన వారిలో 151 మందికి స్వయం ఉపాధి పొందేందుకు వారికి ఆర్థిక సాయం అందించేం దుకు గాను రూ.1.50 కోట్ల రుణం అందించింది. ఇదిలా ఉంచితే ఇప్పటికే 38 మంది ట్రాన్స్‌జెం దర్లు హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని ట్రాఫిక్ విభాగంలో ట్రాఫిక్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

నగరంలోని చందానగర్‌లోని లైట్ హౌస్ కమ్యూనిటీస్ నైపుణ్య కేంద్రంలో.. గత కొన్నాళ్లుగా నిరుద్యోగులకు పలు అంశాల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నారు. జీహెచ్ఎంసీ సహాయంతో ఈ శిక్షణ కార్యక్రమం కొనసాగుతుంది. ఈక్రమంలో నలుగురు ట్రాన్స్‌జెండర్లు అయిన వరుణ్‌తేజ్, నవీన, మధురాజ్, ఇమ్రాన్‌ఖాన్‌లకు గ్రాఫిక్ డిజైన్ కోర్సులో శిక్షణ ఇప్పించింది. సుమారు 15 రోజుల పాటు వీరికి ట్రైనింగ్ ఇచ్చారు. ఇక



తాజాగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఈ నలుగురికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. మేయర్ విజయలక్ష్మి, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ ఈ నలుగురు ట్రాన్స్‌జెండర్లకు నియామక పత్రాలు అందజేశారు. రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘాల మాదిరే.. ట్రాన్స్‌జెండర్లకు కూడా బ్యాంకుల ద్వారా రుణాలు ఇస్తున్నారు. ఈ అంశంలో జీహెచ్ఎంసీ వారికి అండగా ఉంటుంది. స్వయం సహాయక సంఘాల మాదిరి గ్రూప్ వైజ్ కాకుండా.. ఒక్కొక్క ట్రాన్స్‌జెండర్‌కి రుణాలు ఇస్తున్నారు. తాజాగా 155 మంది ట్రాన్స్‌జెండర్లకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున మొత్తం రూ.1.55 కోట్లు బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించడంలో జీహెచ్ఎంసీ కీలక పాత్ర పోషించింది. ఇలా బ్యాంక్ నుంచి లోన్ పొందిన వారిలో ఇద్దరు సూరారంలో టీ షాపులు పెట్టుకున్నారు. ఒకరు జూట్ బ్యాగ్‌లు తయారీ చేస్తున్నారు. అలానే మరి కొందరు కిరాణా షాపులు, కర్రీ పాయింట్లు ఏర్పాటు చేసుకున్నారు. మిగతా వారికి కూడా త్వరలోనే రుణాలు అందుతాయని కమిషనర్ కర్ణన్ తెలిపారు.

ఎన్నో ఏళ్లుగా దారుణ వివక్షకు గురవుతన్న ట్రాన్స్‌జెండర్లకు ఇప్పుడిప్పుడే సమాజం నుంచి కాస్త ఆదరణ లభిస్తోంది. వారికి కూడా ఉపాధి అవకాశాలు కల్పించడానికి చాలామంది ముందుకు వస్తున్నారు. మరికొందరు సొంతంగా ఏదైనా పని చేసుకోవడానికి సిద్ధమవుతున్నారు. అలానే తెలంగాణ సీఎంరేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వ విభాగాలు ప్రయత్నాలు చేస్తున్నాయి.









# ప్రమాణ స్వీకారం

**ఉత్తేజిత ప్రతినిధి**

గడివేముల మండల ప్రాథమిక వ్యవసాయ సంఘం చైర్మన్ గా దేశం సత్య నారాయణ రెడ్డి గారి ప్రమాణ స్వీకారం మరియు సొసైటీ డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి గారు పాల్గొన్నారుముందుగా మండల కేంద్రం లో ఎమ్మెల్యే గారిని క్రేన్ తో భారీ గజ మాలతో ఘన స్వాగతం పలికారు ,భారీ జనసంద్రోహం తో సొసైటీ ఆఫీస్ వరకు ర్యాలీ గా బయదేరారు, అనంతరం నూతన సొసైటీ కార్యాలయం మరియు వ్యవసాయ గోడౌన్ ప్రారంభోత్సవం లను ముఖ్య అతిథులుగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి,నూతన సొసైటీ చైర్మన్ మరియు డైరెక్టర్ ల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ప్రసంగించారుఈ కార్యక్రమం లో రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ కే పార్వతమ్మ గారు, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు గారు, మండల తహసీల్దార్, ఎంపిడిఓ, పలు శాఖల అధికారులు,మరియు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## మిగులు.. ఎలా చేస్తే లాభం?

శశాంక్ ఓ ప్రైవేట్ ఉద్యోగి. హైదరాబాద్‌లో పదేండ్ల క్రితం రూ.50 లక్షలతో ఓ ఇల్లు కొన్నాడు. నెలనెలా ఈఎంఐలు చెల్లిస్తూపోతున్నాడు. ప్రస్తుతం ఇంకా చెల్లించాల్సిన ఇంటి అప్పు రూ.30 లక్షలుగా ఉన్నది. కానీ నెలనెలా ఈఎంఐలు భారంగా కనిపిస్తున్నాయి.


శశాంక్ ఓ ప్రైవేట్ ఉద్యోగి. హైదరాబాద్‌లో పదేండ్ల క్రితం రూ.50 లక్షలతో ఓ ఇల్లు కొన్నాడు. నెలనెలా ఈఎంఐలు చెల్లిస్తూపోతున్నాడు. ప్రస్తుతం ఇంకా చెల్లించాల్సిన ఇంటి అప్పు రూ.30 లక్షలుగా ఉన్నది. కానీ నెలనెలా ఈఎంఐలు భారంగా కనిపిస్తున్నాయి. దీంతో రుణంలో కొంతకొంత చెల్లిస్తూపోతే లాభామేమో? అన్న ఆలోచనలోపడ్డాడు. మరోవైపు ఆ మిగతా సొమ్మును మ్యూచువల్ ఫండ్స్‌ల్లో పెట్టుబడిగా పెడితే ప్రయోజనమేమో? అన్న సందేహాలూ మదిని తొలిచేస్తున్నాయి. అయితే ఒక్క శశాంక్‌దే ఈ పరిస్థితి కాదు. మనలో చాలామందిదీ ఇదే పరిస్థితి. మిగులు నిల్వలతో గృహ రుణాన్ని తీర్చాలా? లేక ఆ నిధులను ఇతర ప్రత్యామ్నాయ పెట్టుబడి మార్గాల్లోకి మళ్లించాలా? అన్న డైలామా కొట్టుమిట్టాడుతుంటారు. మరి నిపుణులు ఏమంటున్నారు?

**ఇదీ సంగతి..**

పెట్టుబడి అనేది ఎప్పుడూ ఒకే దగ్గర పోగై ఉండిపోకూడదు. ఒకటికి మించిన సాధనాల్లో పెట్టుబడులు పెడితేనే సురక్షితం. రిస్క్‌లనూ తగ్గిస్తుంది. అయితే ఇల్లు అనేది ఓ దీర్ఘకాల మదుపు. నిజానికి సొంతిల్లు కల సాకారమనేది మంచిదే అయినా.. దీర్ఘకాలంపాటు మన కష్టార్జితం దానికే అంకితం చేసుకునేలా ఉంటే మాత్రం కొంత ఆలోచించాల్సిన అంశమని చెప్పవచ్చు. కాబట్టి అనుకోకుండా మన చేతికి పెద్ద మొత్తంలో నగదు వస్తే.. దాంతో ఇంటి రుణాన్ని వీలైనంత మేరకు తీర్చేయడమే తెలివైన పనిగా భావించవచ్చు. దీనివల్ల ముఖ్యంగా వడ్డీ భారం చాలావరకు తగ్గుతుంది. ఎందుకంటే హోం లోన్ వంటి దీర్ఘకాలిక రుణాల్లో అసలు కంటే దానిపై చెల్లించే వడ్డీ మొత్తమే ఎక్కువ. అసలు, వడ్డీ కలిపి అప్పు కొండను తలపిస్తుంటుంది. ఎంతకీ దిగిరాని పరిస్థితిలో పడిపోతాం. కాబట్టి అనూహ్యంగా వచ్చిన మొత్తాలతో ఇంటి అప్పు భారాన్ని తగ్గించుకోవడం ఉత్తమం. పైగా ఫ్లోటింగ్ వడ్డీరేట్లతో గృహ రుణం తీసుకున్నప్పుడు, మధ్యమధ్య లో కొంత మొత్తాలు చెల్లిస్తే జరిమానాలేవీ పడవు.

**నెలనెలా మిగుళ్లతో..**

నెలనెలా కొంత మొత్తాలు మిగులుతూపోతే గృహ రుణం తీర్చేకన్నా.. మ్యూచువల్ ఫండ్స్ వంటి వాటిని పరిశీలించడం లాభదాయకమని చెప్పవచ్చు. స్టాక్స్ లేదా మ్యూచువల్ ఫండ్స్‌ల్లో మిగులు నిల్వలను దీర్ఘకాలిక పెట్టుబడులుగా పెడితే 10-12 శాతం రాబడులను ఆశించవచ్చు. 8-9 శాతం వడ్డీరేట్లతో ఉన్న గృహ రుణం తీర్చడం కంటే ఇదే నయం మరి. అయితే స్టాక్ మార్కెట్లు, దాని ఆధారిత మ్యూచువల్ ఫండ్స్‌ల్లో పెట్టుబడులు ఒడిదొడుకులకు లోబడి ఉంటాయి. కాబట్టి రిస్క్‌కు సిద్ధపడితేనే మరింత లాభాలను అందుకోవచ్చన్నది మరువద్దు. రిస్క్‌లతో కూడిన పెట్టుబడులకు ఇష్టపడనివారు దూరంగా ఉంటేనే మంచిది. అయితే ఆర్థిక నిపుణుల సలహాతో సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ల (సిప్)ను




ప్రయత్నించవచ్చు. ఇవికూడా రిస్క్‌తో కూడుకున్నవే అయినా.. మన అవసరాలకు తగ్గట్టుగా ఎక్స్‌పర్ట్స్ సూచనలతో ప్లానింగ్ చేసుకోవచ్చు. నిజానికి దీర్ఘకాలంలో స్టాక్ పెట్టుబడులు మెజారిటీ ఇన్వెస్టర్లకు లాభాల్నే పంచాయని గణాంకాలు చెప్తున్నాయి.

**చివరగా..**

మదుపరులు ఎప్పటికైనా తమ పెట్టుబడులు బహుళ సాధనాల్లోకి మళ్లిస్తేనే మరింత లాభదాయకం. అలాగే చిన్న వయసు నుంచి చేసే పొదుపు.. పెద్ద లాభాల్ని పంచిపెడుతుంది. స్వల్ప, దీర్ఘకాల లక్ష్యాలకు తగ్గట్టుగా పెట్టుబడి సాధనాలను ఎంచుకోవడం తెలివైన నిర్ణయం. నగదు నిల్వలు సరిపడా ఉంటే వాటితోనే ఇల్లు కొనుక్కోవడం లాభమనే చెప్పవచ్చు. అయితే మోయలేనంత భారాన్ని మాత్రం ఎత్తుకోవద్దు.

## క్రయవిక్రయాల మధ్య ఊగిసలాట!




దేశీయ స్టాక్ మార్కెట్లలో ఒడిదొడుకులు కొనసాగుతు న్నాయి. గత ఏడాది తరహాలోనే మదుపరులు అమ్మకాలు, కొనుగోళ్ల మధ్య ఊగిసలాటకు లోనవుతుండటంతో కొత్త ఏడాదీ ఆటుపోట్లు తప్పడం లేదు. దేశీయ స్టాక్ మార్కెట్లలో ఒడిదొడుకులు కొనసాగుతు న్నాయి. గత ఏడాది తరహాలోనే మదుపరులు అమ్మకాలు, కొనుగోళ్ల మధ్య ఊగిసలాటకు లోనవుతుండటంతో కొత్త ఏడాదీ ఆటుపోట్లు తప్పడం లేదు. గత వారం ట్రేడింగ్ ఇందుకు నిదర్శనం. ఆఖర్లో చోటుచేసుకున్న నష్టాలు.. ముందటి లాభాలను మింగేయకపోతే సూచీలు మరింత పై స్థాయిల్లోనే ఉండేవి. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 191.35 పాయింట్లు లేదా 0.80 శాతం పుంజుకుని 24,004.75 దగ్గర నిలిచింది.

ఈ వారం కూడా ట్రేడింగ్‌లో ఎత్తుపల్లాలకు ఆస్కారముందని మెజారిటీ నిపుణులు చెప్తున్నారు. అయితే బ్యాంకింగ్, ఆటో, ఐటీ రంగాల షేర్లలో ర్యాలీకి వీలుందనీ అభిప్రాయప డుతున్నారు. కానీ డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ పతనం.. మార్కెట్ జోష్‌ను బాగా దెబ్బతీస్తున్నది. భారీగా పడిపోతున్న రూపీ ఎక్స్ఛేంజ్ రేట్లు.. ఇప్పటికే ఆల్‌టైమ్ కనిష్ఠానికి దేశీయ కరెన్సీని పరిమితం చేశాయి మరి. ఫలితంగా మరింత రూపాయి క్షీణత.. స్టాక్ మార్కెట్లను ఇంకా ప్రభావితం చేయవచ్చు. అలాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, ముడి చమురు ధరలు, అంతర్జాతీయ పరిణామాలూ ముఖ్యమే. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 23,600 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 23,400 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట.

# కంప్యూటర్ జాబ్ చేస్తున్నారా.. ఈ వర్కౌట్స్ చేయాల్సిందే..

నేటి కాలంలో చాలా మంది కంప్యూటర్స్ జాబ్స్ చేస్తున్నారు. అలాంటివారికి ఎక్కువగా వెన్నునొప్పి, మెడనొప్పి వస్తుంటాయి. దీని నుంచి రిలాక్స్ అవ్వాలంటే కొన్ని స్ట్రెచింగ్ వర్కౌట్స్ చేయాలి. అవేంటో చూద్దాం. చాలా మంది ఎక్కువసేపు కూర్చొని పని చేయడం వల్ల మెడ, వీపు నొప్పి వస్తుంది. అలా వచ్చినా కూడా కచ్చితంగా వర్క్ చేయాలి. అలాంటప్పుడు కొన్ని వర్కౌట్స్, స్ట్రెచెస్ చేయడం వల్ల సమస్య తగ్గుతుంది. రెగ్యులర్‌గా చేస్తే వారికి నొప్పులు తగ్గుతాయి. మరి అలాంటి స్ట్రెచెస్ ఏంటో తెలుసుకోండి.

క్వాడ్ స్ట్రెచ్.. ఎక్కువ సేపు కూర్చోవడం వల్ల వచ్చే సమస్యల్ని ఇది దూరం చేస్తుంది. ఎలా చేయాలంటే మీ పాదాలను ఒకేదగ్గర పెట్టి నిలబడాలి. మీ ఎడమ కాలుని వెనక్కి వంచి ఎడమ చేతితో పాదాన్ని పట్టుకోండి. చేతులతో కాలుని చాచండి. ఇలానే కాసేపు ఉండి తిరిగి వేరే వైపు కూడా ఇలానే చేయండి.



ఫార్వర్డ్ స్ట్రెచ్.. ఎక్కువసేపు కూర్చునే వారు ఈ స్ట్రెచింగ్ చేయొచ్చు. దీనికోసం చేతులని వెనుకభాగంలో ఉంచి శరీరాన్ని ముందుకు చాచండి. నెమ్మదిగా ముందుకు వంగండి. చేతులు కూడా పైకి పెట్టండి. ఇది మంచి స్ట్రెచింగ్ వర్కౌట్. ఇది బ్యాక్ ట్విస్ట్ నొప్పిని తగ్గించడమే కాకుండా నడుముని టోన్ చేసేందుకు కూడా సాయపడుతుంది. బ్యాక్ ట్విస్ట్‌లు నడుము కొవ్వుని తగ్గిస్తాయి.



ముందుగా నేలపై నిలబడాలి. చేతులని రిలాక్స్ మోడ్‌లో పెట్టండి. మీ అప్పర్ బాడీని ఓ వైపు నుండి మరో వైపుకి తీసుకురండి. వీలైనంత వరకూ ట్విస్ట్ చేయండి. మరోవైపు కూడా ఇలానే చేయండి. దీని వల్ల వెన్నునొప్పి తగ్గి పనిచేయడానికి శక్తిని అందిస్తాయి.


స్ట్రెచ్ క్యాట్ పోజ్.. ఇది మీరు హాయిగా కూర్చునే చేయొచ్చు. దీని వల్ల కండరాల ఒత్తిడి తగ్గుతుంది. వెన్నునొప్పి తగ్గుతుంది. ఇది చేయడానికి ముందుగా మీ కాళ్ళని వెనక్కి మడిచి కూర్చోవాలి. చేతులని నిటారుగా, మోకాళ్ళని వంచి నేలపై నిలబడండి. మీ బ్యాక్‌నికి పైకి లేపి తలని క్రిందికి వంచండి. చేతులని వీలైనంత వరకూ క్రిందకి చాచండి. దీని వల్ల చాలా రిలాక్స్‌గా ఉంటారు.



సైడ్ స్ట్రెచింగ్.. సైడ్ స్ట్రెచెస్ అనేది బెస్ట్ స్ట్రెచెస్. దీని వల్ల ఇన్‌స్టంట్ రిలీఫ్ ఉంటుంది. ఎక్కువసేపు కూర్చునే వారు దీనిని కచ్చితంగా చేయాలి. ఇది చేయడానికి ముందుగా నిలబడాలి. చేతులని పైకి లేపి కలిపి పట్టుకుండి. ఎడమవైపుకి వంగి, వీలైనంతత వరకూ సాగదీయండి. మళ్ళీ స్టార్టింగ్ పాయింట్‌కి వచ్చి కుడివైపుకి కూడా ఇలానే చేయండి.

ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే









# పిల్లలు హోంవర్క్ చేయడానికి మారం చేస్తున్నారా..?



పిల్లలు హోంవర్క్ చేయడానికి మారం చేస్తున్నారా..? పిల్లలు ఆడుకోవడానికి, ఫోన్‌లో వీడియోలో చూడటానికి, వీడియో గేమ్‌లు ఆడానికి చూపినంత ఇంట్రెస్ట్ చదువుకోవడానికి, హోంవర్క్ చేయడానికి చూపించరు. కొంతమంది పిల్లలు.. స్కూల్ నుంచి ఇంటికి రాగానే.. హోంవర్క్ పూర్తి చేసేస్తుంటారు. అయితే, కొందరు పిల్లలు మాత్రం హోంవర్క్ పూర్తి చేయడానికి ఇష్టపడరు. వీళ్లతో హోంవర్క్ చేయించడానికి.. తల్లిదండ్రులు నానా తంటాలు పడుతుంటారు. పిల్లల చదువులో హోంవర్క్ కీలకమైన అంశం. ఇది క్లాస్ రూమ్ అభ్యాసాన్ని బలోపేతం చేస్తుంది, అధ్యయన నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుంది, బాధ్యత, టైమ్ మేనేజ్‌మెంట్ అలవాటు అవుతుంది. మీ చిన్నారి హోంవర్క్ చేయడానికి మారం చేస్తుంటే.. కొన్ని టిప్స్ మీ చాలా హెల్ప్ అవుతాయి. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

చదువుకోవడానికి వాతావరణాన్ని సృష్టించండి.. మీ పిల్లలను చదువుకోవడానికి, హోంవర్క్ పూర్తి చేయడానికి.. అనువైన ప్రదేశాన్ని సృష్టించండి. మీ పిల్లలకు అవసరమైన పెన్నులు, బుక్స్, పేపర్స్, రిఫరెన్స్ మెటీరియల్స్ వంటి అవసరమైన వస్తువులను వారికి అందుబాటులో ఉంచండి. మంచి వాతావరణం వారి ఏకాగ్రత, ఉత్పాదకతను ప్రోత్సహిస్తుంది.

కొట్టొద్దు.. కొందరు పేరెంట్స్.. పిల్లలు హోంవర్క్ చేయడానికి మారం చేస్తుంటే.. తిడుతుంటారు, కొందరైతే ఏకంగా కొట్టేస్తారు కూడా. ఇలా చేస్తే.. మీ చిన్నారి మొండిగా తయారవుతుంది. పిల్లలను తిట్టి, కొట్టి హోం వర్క్ చేయించడం ఆపండి. వాళ్లతో ఫ్రెండ్లీగా మాట్లాడి హోంవర్క్ పూర్తి చేయండి.

రొటీన్ సెట్ చేయండి.. చాలామంది పిల్లలు హోం వర్క్ పేరు తీయగానే.. ఆడుకున్న తరవాత చేస్తాం, తిన్నాక చేస్తాం, ఉదయం నిద్ర లేచిన తరవాత చేస్తాం.. అంటూ రకరకాల సాకులు చెబుతుంటారు. హోంవర్క్‌ను పోస్ట్‌పోన్ చేయకుండా.. రోజూ ఒకే రొటీన్ ఫాలో అయ్యేలా టైమ్ షెడ్యూల్ సెట్ చేయండి. కొందరు స్కూల్ నుంచి రాగానే హోంవర్క్ చేయడానికి ఇష్టపడుతుంటారు, కొందరు ఆడుకున్న తర్వాత హోంవర్క్ చేయాలనుకుంటారు. మీ పిల్లలకు నచ్చిన సమయంలో హోంవర్క్ టైమ్ పెట్టండి. రోజూ ఇదే ఫాలో అయితే.. అలవాటుగా మారిపోతుంది.

తక్కువగా ఉన్నవి ముందు చేయించండి.. స్కూల్ నుంచి రాగానే వాళ్లకు స్నాక్స్ పెట్టండి. స్కూల్‌లో జరిగిన విషయాల గురించి వాళ్లతో మాట్లాడండి. చేయించాల్సిన హోం వర్క్ ఏముందో చూడండి. తక్కువగా ఉన్న పనిని ముందుగా పూర్తి చేయాలని చెప్పండి. కాస్త సమయం ఎక్కువ తీసుకునే పనులను మెల్లగా చేయించండి. హోం వర్క్ అంతా పూర్తి చేసిన తరవాత పిల్లలు ఆడుకోవటానికి సమయం ఉండదు అనే ఆలోచనలో ఉంటుంటారు. వాళ్లని ఇంట్లోనే ఉండాలనే రూల్స్ పెట్టకండి. ఆటలు ఆడుకునేందుకు బయటకు పంపించండి. ఆడితే.. శారీరకంగా, మానసికంగా రిలాక్స్ అవుతారు. మీరే చేసేయవద్దు.. పిల్లలు హోం వర్క్ చేయకుంటే స్కూల్లో టీచర్లు తమ పిల్లల్ని కొడతారని కొంతమంది వాళ్ల తల్లులే చేసేస్తుంటారు. ఇలా ఎంతమాత్రం చేయకూడదు. దీంతో పిల్లలు హోం వర్క్ చేసేందుకు ఆసక్తి చూపించరు. వాళ్లు మా అమ్మ చేసేస్తుందిలే అనే భావనలోకి వస్తారు. వాళ్లలో నేర్చుకునే శక్తి కూడా తగ్గుతుంది. వాళ్లకు సహాయం కావలిస్తే.. చేయాలి గానీ మీరే మొత్తం హోంవర్క్ చేయవద్దు. బట్టీ వద్దు.. పిల్లలు బట్టీ పట్టీ చదవకుండా జాగ్రత్త తీసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే. అందువల్ల హోం వర్క్‌లో సైన్స్ ప్రాజెక్టులు చేయాల్సి వస్తే.. కాస్త ఎక్కువ శ్రద్ధ పెట్టి పిల్లలకు నేర్పించాలి. పిల్లలకు యాంత్రికంగా కాకుండా ఆ సబ్జెక్టు గురించి పూర్తి అవగాహన వచ్చే విధంగా వివరించి చెప్పండి.

# కిచెన్‌లోని పదార్థాలకి చీమలు, పురుగులు పట్టకుండా..

వంటగదిలో వస్తువులు, ఆహార పదార్థాలకి చీమలు పడుతుండడం కామన్. అలాంటి వాటికి కొన్ని టిప్స్ ఉన్నాయి. దీంతో సమస్య పరిష్కారమవుతుంది.

మన రోజువారీ జీవితంలో కొన్ని చిన్న చిన్న సమస్యలు చాలా ఇబ్బంది పడతాయి. అందులో వంట గదిలో ఫుడ్స్‌కి చీమలు, పురుగులు పడుతుంటాయి. అలాంటప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అయితే సమస్య తగ్గుతుంది.

నవంబర్ 10 తో ముగియనున్న అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ ఎ సేల్ ముగిసేలోపే షాపింగ్ చేసేయండి

బేకింగ్ సోడా.. బేకింగ్ సోడా కూడా కలపొచ్చు. అయితే, అవి కేవలం పప్పులు, బియ్యం వంటి గింజల్లోనే కలపాలి. ఆ తర్వాత వాటిని చక్కగా వాష్ చేయడం మరువొద్దు.

వెనిగర్.. వెనిగర్ కూడా కీటకాలని దూరం చేస్తుంది. అందుకోసం కాటన్ బాల్స్‌ని వెనిగర్‌లో ముంచి అక్కడక్కడ పెట్టండి. దీని వల్ల ఆ ఘాటు వాసనకి చీమలు, కీటకాలు రావు.

బిర్యానీ ఆకులు.. పప్పులు, బియ్యం, నట్స్, పల్సెస్ ఇలాంటి వాటికి చీమలు, పురుగులు పట్టకుండా అందులో బిర్యానీ ఆకులు వేయండి. వాటి ఘాటు వాసనకి చీమలు, పురుగులు పట్టవు. ఇక తేనె వంటి వాటికి కూడా చీమలు పడుతుంటాయి. అలాంటప్పుడు అందులో లవంగాలు వేయొచ్చు. దీని వల్ల దానికి చీమలు అంతగా పట్టవు. అదే విధంగా వాటి మూత చుట్టూ వాసెలిన్ రాయడం మంచిది. దీని వల్ల చీమలు పట్టవు.

బియ్యం, గోధుమ పిండి.. మన ఇళ్ళలో బియ్యం పిండి, గోధుమ పిండి కొనుక్కొచ్చి పెడతాం. వాటికి కూడా ఎక్కువగా పురుగులు పట్టే అవకాశం ఉంది. అలాంటి వాటికి కూడా పురుగు పట్టకుండా ఉండాలంటే మిరియాలు, దాల్చిన చెక్క అందులో వేయాలి.

దాల్చిన చెక్క.. పంచదార డబ్బాలో దాల్చిన చెక్క వేస్తే చీమలు, పురుగులు పట్టవు. దీనిని వాసన కారణంగా చీమలు పట్టవు. కాబట్టి, చక్కెర డబ్బాలో ఓ ముక్క దాల్చిన చెక్క వేసి పెట్టండి.

వీటితో పాటు.. ఎప్పటికప్పుడు సరుకుల్ని క్లీన్ చేస్తుండాలి. లేకపోతే పురుగులు, చీమలు పడుతుంటాయి. కాబట్టి, వీటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేయడం మరువొద్దు.



# తిన్నా షుగర్ పెరగదు..!



దీపావళి కూడా రాబోతుంది. దీపావళి అంటేనే వెలుగుల పండుగ. అమావాస్య చీకట్లను చీల్చుతూ ఎటుచూసినా దీపాల సొబగులే.. అంబరాన్నంటే సంబరాలే. దీపావళి అంటే దీపాలే కాదు.. టేస్టీ.. టేస్టీ.. స్వీట్లు కూడా గుర్తొస్తాయి. పండుగ రోజు అందరూ స్వీట్స్ తింటూ ఎంజాయ్ చేస్తుంటే.. షుగర్ పేషెంట్స్ మాత్రం మిఠాయిలు, స్వీట్స్ తినకుండా నోరు కట్టేసుకుంటారు. చక్కెర పదార్థాలు తింటే.. బ్లడ్ షుగర్ లెవల్స్ పెరుగుతాయని భయపడుతుంటారు. మీరు డయాబెటిస్‌తో బాధపడుతుంటే.. రుచికరమైన స్వీట్స్ మీకోసమే. పండుగ రోజు స్వీట్స్ త్యాగం చేయనవసరం లేదు, అలాగే బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. అవేంటో, ఎలా తయారు చేయాలో ఈ స్టోరీలో చూద్దాం.

స్కిమ్డ్ మిల్క్ - 5 కప్పులు, బియ్యం - 60 గ్రాములు (వేడి నీటిలో 30 నిమిషాలు నానబెట్టండి), యాలకులు - 6

పిస్తా పొడి - 2 టేబుల్ స్పూన్లు, రోజ్ ఎసెన్స్ - 1/4 స్పూన్, బాదం పప్పులు - 10, ఇలా తయారు చేయండి..

బియ్యాన్ని వడకట్టి బ్లెండర్లో వేయండి. దీనిలో కొంచెం పాలు వేసి బ్లెండ్ చేయండి. మిగిలిన పాలను మరిగించండి. ఆ తర్వాత దానిలో రుబ్బిన బియ్యం వేసి మరిగించండి. దీన్ని గరిటతో తిప్పుతూ ఉండాలి. అడుగు అంటకుండా చూసుకోవాలి. మంటను సిమ్‌లో పెట్టి.. 20 - 25 నిమిషాల పాటు మరిగించండి. పిండి దగ్గరపడిన తర్వాత.. మంట ఆర్పి యాలకులు వేయండి. దీనిలో పిస్తా పొడి, రోజ్ ఎసెన్స్ వేసి మళ్లీ కదపండి. దీన్ని ఫ్రిజ్‌లో పెట్టి, ఆ తర్వాత బాదం పప్పు వేసుకుని ఎంజాయ్ చేయండి.

రాగీ ఓట్స్ లడ్డు..

రాగి పిండి - కప్పున్నర, ఓట్స్ - కప్పు, ఖర్జూరాలు - 20, పాలు - 1/4 కప్పు, నెయ్యి - టేబుల్ స్పూన్, యాలకుల పొడి - 1 టీస్పూన్, తెల్ల నువ్వులు - 1/4 కప్పు, కొబ్బరి పొడి - 1/4 కప్పు, తేనె- 1 టేబుల్ స్పూన్, ?ఇలా తయారు చేయండి.. ఓట్స్‌ను డ్రై రోస్ట్ చేసి మిక్సీలో గ్రైండ్ చేసుకోండి. 15 ఖర్జూరాల్లో గింజలు తీసి బ్లెండర్‌లో వేయండి, దీనిలో పాలు పోసి పేస్ట్‌లా చేసుకోండి. మిగిలిన ఖర్జూరాలను చిన్న ముక్కలుగా కోసుకోవాలి. తెల్ల నువ్వులను డ్రై రోస్ట్ చేసుకోవాలి. ఒక పాన్‌లో నెయ్యి వేసి, ఓట్స్ పిండిని తక్కువ మంటపై కొన్ని నిమిషాలు వేయించాలి. మరో పాన్ తీసుకుని నెయ్యి వేసి రాగి పిండిని పచ్చివాసన పోయే వరకు తక్కువ మంట మీద వేయించాలి. ఓట్స్ పిండిని రాగుల పిండితో కలపండి. తర్వాత ఖర్జూరం పేస్ట్ వేసి బాగా కలపాలి. యాలకుల పొడి వేసి బాగా కలపాలి. కొన్ని నిమిషాలు తక్కువ మంటపై ఉంచండి. ఆ తర్వాత మంట ఆర్పి, ఈ మిశ్రమాన్ని చల్లార్చండి. ఆపై తరిగిన ఖర్జూరాలను యాడ్ చేయండి. ఈ పిండిలో తేనె వేసి మిక్స్ చేయండి. ఆ తర్వాత లడ్డూల్లా చేసుకోండి. వాటిపై నువ్వుల గింజలు, కొబ్బరి పొడి కోట్ చేయండి.

గుమ్మడికాయ ఓట్స్ కేక్.. గుమ్మడి గింజలు - 1 కప్పు, గోధుమ పిండి - 1/2 కప్పు, సేమియా - 2 టేబుల్ స్పూన్లు, వేయించిన ఓట్స్ - 2 టేబుల్ స్పూన్లు, స్కిమ్డ్ మిల్క్ - 1 టేబుల్ స్పూన్, జాజికాయ పొడి -1/4 స్పూన్, ఉప్పు - చిటికెడు, బేకింగ్ పౌడర్ - 1/2 స్పూన్, సోడా బై-కార్బ్ - 2 చిటికెలు, వెన్న - 4 టీ స్పూన్లు, మైక్రోవేవ్ ప్రూఫ్ బౌల్‌లో గుమ్మడికాయ గింజలు, 2 టీస్పూన్ల నెయ్యి వేసి.. మైక్రోవేవ్‌లో 3 నిమిషాలు పాప్ చేయండి. దాన్ని బయటకు తీసి, దానిలో గోధుమ పిండి, సెమోలినా, ఓట్స్, స్కిమ్డ్ మిల్క్, జాజికాయ, ఉప్పు, సోడా, బేకింగ్ పౌడర్ వేసి బాగా కలపాలి. 10 నిమిషాలు మైక్రోవేవ్‌ను ప్రీహీట్ చేయండి. మైక్రోవేవ్ ప్రూఫ్ బౌల్‌లో కొద్దిగా నెయ్యి రాసి ఆ మిశ్రమాన్ని అందులో పోయాలి. పైనాపిల్ సోర్బెట్.. ఫ్రీజ్ చేసిన పైనాపిల్ - 1, ఫ్రీజ్ చేసిన మామిడి ముక్కలు - 1 కప్పు, నిమ్మరసం - 1 టేబుల్ స్పూన్, నీళ్లు - 1 కప్పు, ఇలా తయారు చేసుకోండి.. పైనాపిల్, మామిడి ముక్కలు, నిమ్మరసం వేసి బ్రెండర్‌లో వేయండి. దీన్ని క్రీమ్‌లా వచ్చే వరక్ బ్లెండ్ చేయండి, అవసరం అయితే కొన్ని నీళ్లు వేసి బ్లెండ్ చేయండి. దీన్ని కూల్‌కూల్‌గా ఎంజాయ్ చేయండి.





# స్కిన్ మెరుస్తుంది..







ముఖం మెరవాలని అందరికీ ఉంటుంది. అందుకోసం కెమికల్ ప్రోడక్ట్స్ కాకుండా నేచురల్ ప్రోడక్ట్స్‌ని వాడాలి. అలాంటి ప్రోడక్ట్స్ గురించి తెలుసుకోండి. శరీరంలో అతి పెద్ద అవయవం చర్మం. చర్మం ఆరోగ్యం ఉంటే మెరుస్తూ కనిపిస్తుంది. మీ స్కిన్ ఎప్పుడూ మెరుస్తూ అందంగా కనిపించాలంటే సరైన స్కిన్ కేర్ ముఖ్యం. దీనికి ఇంట్లో తయారు చేసే ప్యాక్ కూడా సరిపోతుంది. అలాంటి ఓ ప్యాక్ గురించి తెలుసుకుందాం. దీనికి కావాల్సిన పదార్థాలు, వాటితో బెనిఫిట్స్ గురించి తెలుసుకోండి.

పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది చర్మాన్ని కాంతివంతంగా ఉంచుతుంది. పసుపుని ఫేస్‌ప్యాక్ ప్రోడక్ట్స్‌లో కలిపి సహజమైన గ్లో వస్తుంది. ఇది మొటిమలు, సోరియాస్, గాయాలను కూడా నయం చేస్తుంది. ఏం చేయాలంటే.. శనగపిండి, పసుపు పొడిని బాగా మిక్స్ చేసి అందులో పెరుగు వేసి పేస్ట్‌లా చేసి ముఖం, మెడకి అప్లై చేయాలి. 5 నిమిషాల తర్వాత ముఖాన్ని సున్నితంగా మసాజ్ చేయండి. దీంతో మృతకణాలు తొలగిపోతాయి. తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయాలి. చల్లని నీటితో ముఖం కడగాలి. మగవారు అయితే పసుపు వాడకపోయినా పర్లేదు. పెరుగు ఓ అద్భుత ప్రోబయోటిక్ ఫుడ్. ఇది చర్మాన్ని కూడా అందంగా చేస్తుంది. దీన్ని వారానికి రెండు, మూడుసార్లు ఫేస్ ప్యాక్ వేయాలి. దీని వల్ల చర్మం మృదువుగా చేస్తుంది.ఇది సహజ మాయిశ్చరైజర్‌గా పనిచేసి మొటిమలని తొలగిస్తుంది. చర్మ చికాకుని తగ్గించి యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. 5 టీ స్పూన్ల పెరుగు తీసుకుని అందులో నిమ్మ, నారింజ రసం వేసి మిక్స్ చేయాలి. 20 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని క్లీన్ చేయాలి. ఇది చర్మ రంధ్రాలను బిగుతుగా ఉంచుతుంది.

దోసకాయ.. దోసకాయలో విటమిన్ సి, కె, మాంగనీస్, బీటా కెరోటిన్ వంటి ముఖ్య పోషకాలు ఉన్నాయి. అందుకే, ఫేషియల్ చేసినప్పుడు కళ్ళపై దోసకాయ ముక్కలు పెడతారు. దీని వల్ల కళ్ళు చల్లగా మారతాయి. చర్మాన్ని తాజాగా కనిపించేలా చేస్తుంది. యవ్వనంగా ఉంచుతుంది. ఇది చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. ఇది సన్ బర్న్, చర్మం ఎర్రగా మారడం, దద్దుర్లు, కంటి శుక్లం, కండ్ల కలక వంటి సమస్యల్ని దూరం చేస్తుంది. ఏం చేయాలంటే.. దోసకాయని ముక్కలు చేసి పేస్ట్ చేయాలి. దీన్ని ముఖానికి అప్లై చేసి 15 నిమిషాల తర్వాత చల్లని నీటితో కడగాలి. చర్మం పొడిబారిన తర్వాత మాయిశ్చరైజర్‌ని రాయాలి.

కొబ్బరినూనె.. కొబ్బరినూనెలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్, హీలింగ్ గుణాలు ఉన్నాయి. అయితే, అలర్జీ వంటి సమస్యలు ఉన్నవారు దీనిని వాడకూడదు. దీనిని ఎలా వాడాలంటే.. ముఖానికి మేకప్ ఉంటే ముందుగా క్లీన్ చేయండి.ఆ తర్వాత కొబ్బరినూనె రాయండి. ఇది మంచి మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది. దీంతో ముఖాన్ని మసాజ్ చేయండి. క్లెన్సర్‌తో క్లీన్ చేసే ముందు ఇలా చేయండి.

అలోవేరా.. అలోవేరా చర్మాన్ని మృదువుగా, ఆరోగ్యంగా చేస్తుంది. అలోవెరా చర్మంలో కొత్త కణాలను పెంచుతుంది. రంధ్రాలు మూసుకుపోకుండా చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. దీనిని రోజూ వాడడం వల్ల చర్మం ఆరోగ్యంగా మెరుస్తుంది. అందుకోసం కలబంద జెల్‌ని తీసుకుని పాలతో కలిపి ముఖం, మెడకి అప్లై చేసి 30 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయొచ్చు.

బెనిఫిట్స్.. ఫేస్‌ప్యాక్ వేసుకుంటే చర్మం హైడ్రేట్ అయి చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తాయి. పదార్థాలు చర్మంలోకి చొచ్చుకుపోవడాన్ని సులభతరం చేస్తాయి. ఫేస్‌ప్యాక్‌ని చర్మ రకాన్ని బట్టి వారానికి ఒకటి నుండి మూడుసార్లు వాడాలి. దీంతో పాటు క్లెన్సింగ్, టోనింగ్, మాయిశ్చరైజర్ వాడడం చర్మానికి అవసరం. ఇది చర్మ కణాలను హైడ్రేట్ చేస్తుంది. చర్మం %జూ౦% స్థాయిని రీబ్యాలెన్స్ చేస్తుంది. దీంతో చర్మం మృదువుగా మారుతుంది



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తన 54వ పుట్టినరోజును సెప్టెంబర్ 2న జరుపుకోనున్నారు. ఈ సందర్భంగా అభిమానుల కోసం ఆయన నటించిన రెండు చిత్రాలను రీరిలీజ్ చేస్తున్నారు. అయితే ఒకేరోజు రెండు సినిమాలు విడుదల చేయడం వల్ల వసూళ్లపై ప్రభావం చూపుతుందని కొందరు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు, పవన్ కళ్యాణ్ నటించిన 'ఓజీ' చిత్రం దసరాకు విడుదల కానుంది. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం నుంచి అప్డేట్స్ రానున్నాయి. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సెప్టెంబర్ 2న తన 54వ బర్త్ డేని సెలబ్రేట్ చేసుకోనున్నారు. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, డిప్యూటీ సీఎం

# ఒకేసారి రెండు సినిమాలు రీ-రిలీజ్

హోదాలో ఆయన జరుపుకునే రెండో పుట్టినరోజు కావడంతో అభిమానులు ప్రత్యేకంగా భావిస్తున్నారు. గతంలో కంటే పెద్ద ఎత్తున సంబరాలు చేయడానికి ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మరోవైపు ఫ్యాన్స్ ఉత్సాహాన్ని రెట్టింపు చేయడానికి రీరిలీజులు ప్లాన్ చేస్తున్నారు.

స్టార్ హీరోల పుట్టినరోజులు వచ్చినప్పుడు పాత సినిమాలను రీ రిలీజ్ చేస్తుండటం టాలీవుడ్ లో ట్రెండ్ గా మారిపోయింది. ఇటీవల సూపర్ స్టార్ మహేష్ బాబు బర్త్ డే స్పెషల్‌గా 'అతడు' చిత్రాన్ని మరోసారి థియేటర్లలో విడుదల చేస్తే, ప్రేక్షకుల నుంచి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు దాని బీట్ చేయడానికి పవన్ కళ్యాణ్ అభిమానులు రెడీ అవుతున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే 'తమ్ముడు' మూవీని రీ-రిలీజ్ చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు. దాంతో పాటుగా మరో పవన్ చిత్రాన్ని థియేటర్లలోకి తీసుకురావడానికి రెడీ అయ్యారు.

పవన్ కళ్యాణ్ కెరీర్ చెప్పుకోదగ్గ సినిమాలలో 'జల్సా' ఒకటి. 2008లో త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర మంచి విజయం సాధించింది. గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో అల్లు అరవింద్ ఈ చిత్రాన్ని నిర్మించారు. పవన్ బర్త్ డే సందర్భంగా ఈ సినిమాని రీ-రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా వెల్లడించారు. అంటే సెప్టెంబర్ 2వ తేదీన అభిమానులు డబుల్ ట్రీట్ అన్నమాట. కాకపోతే ఒకేరోజు రెండు సినిమాలను విడుదల చేయడం వల్ల దేనికీ ఆశించిన స్థాయిలో వసూళ్లు రావని ఓ వర్గం ఫ్యాన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


సినిమాల్లోకి రీఎంట్రీ ఇచ్చిన తర్వాత పవన్ కళ్యాణ్ నటించిన ఏ మూవీ కూడా బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించలేదు. రూ.100 కోట్ల షేర్ లేని హీరో అంటూ యాంటీ ఫ్యాన్స్ మీడియాలో నిత్యం ట్రోలింగ్ చేస్తూనే ఉన్నారు. ఇటీవల ఎన్నో హోప్స్ పెట్టుకున్న 'హరి హర వీరమల్లు' సినిమా బాక్సాఫీస్ దగ్గర భారీ డిజాస్టర్ గా మారింది. నిర్మాతకు తీవ్ర నష్టాలు మిగిల్చిందని ట్రేడ్ వర్గాలు పేర్కొన్నాయి. దీంతో మూవీపై బోలెడన్ని ఆశలు పెట్టుకున్నారు పవర్ స్టార్ అభిమానులు. సుజిత్ దర్శకత్వంలో పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న సినిమా ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం.. దసరాకి విడుదలకు సిద్ధమవుతోంది. సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇంకో పక్క హరీశ్ శంకర్ డైరెక్షన్ లో 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా పూర్తి చేశారు. పవన్ బర్త్ డేకి ఈ రెండు సినిమాల నుంచి అప్డేట్స్ రాబోతున్నాయి.

# తంబీలకు మళ్లీ నిరాశ తప్పదా!



తమిళ సినీ ప్రేక్షకులకు రూ.వెయ్యి కోట్ల సినిమా అన్నది కలగానే మిగిలిపోయిందన్న సంగతి తెలిసిందే. ఈసారి 'కూలీ'తో తమ ఆశలు నెరవేరుతాయని వాళ్లంతా ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అయితే ఈ చిత్రానికి తొలిరోజే మిక్స్‌డ్ టాక్ రావడంతో రూ.వెయ్యి కోట్లు రాబట్టగలదా అన్నది ఆసక్తికరంగా మారింది. రజినీకాంత్ స్వాగ్, లోకేష్ కనగరాజ్ క్రేజ్‌తో కలెక్షన్లు బాగానే వచ్చేలా కనిపిస్తున్నాయి. ఈ మధ్యకాలంలో సినీ ఇండస్ట్రీలో పాన్ ఇండియా ట్రెండ్ ఊపందుకుంది. ఓ సినిమా తీసి దాన్ని నాలుగైదు ఇతర భాషల్లో డబ్ చేసేసి పాన్ ఇండియా మూవీ అంటూ రిలీజ్ చేయడం అలవాటుగా మారిపోయింది. అయితే స్టోరీ యునిక్‌గా ఉంటే ప్రేక్షకులు వాటిని ఆదరిస్తున్నారు. ఇందులో కొన్ని చిత్రాలు రూ.వెయ్యి కోట్ల కలెక్షన్లు కూడా రాబట్టాయి. తెలుగు నుంచి బాహుబలి 2, కల్కి 2898ఏడీ, పుష్ప 2 చిత్రాలు రూ.వెయ్యి కోట్ల లిస్టులో ఉన్నాయి. ఇక కన్నడ నుంచి 'కేజీఎఫ్ 2' ఆ ఘటన సాధించింది. బాలీవుడ్ నుంచి 'దంగల్', పఠాన్, జవాన్ చిత్రాలు కూడా రూ.1000 కోట్ల కలెక్షన్స్ జాబితాలో చోటు సంపాదించాయి.అయితే ఇండియాలోనే బిగ్గెస్ట్ ఫిల్మ్ ఇండస్ట్రీల్లో ఒకటైన కోలీవుడ్‌కి మాత్రం ఇప్పటివరకు ఆ కల నెరవేరలేదు. తమిళ చిత్ర పరిశ్రమలో స్టార్లకు కొదువలేదు. రజినీకాంత్, కమల్ హాసన్, విజయ్, అజిత్, సూర్య వంటి స్టార్ హీరోలకు కోట్లాది మంది అభిమానులున్నా ఇప్పటివరకు ఏ తమిళ సినిమా రూ.1000 కోట్ల ఘనతను సాధించలేకపోయింది. రజినీకాంత్, లోకేష్ కనగరాజ్ కాంబినేషన్లో తాజాగా వచ్చిన ' కూలీ ' సినిమా ఆ కోరిక నెరవేరుస్తుందని వాళ్లు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. 'కూలీ' మూవీ కచ్చితంగా రూ.వెయ్యి కోట్ల కలెక్షన్స్ దాటుతుందని మేకర్స్ కూడా ఊదరగొట్టారు. మరి తమిళ తంబీల ఎదురుచూపులకు ఫలితం దక్కిందా.. లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.

# ఎన్నెన్నో వినిపిస్తున్నాయ్



అగ్ర కథానాయిక సమంత ఒకప్పటిలా మళ్లీ తెరపై మెరిసేందుకు సన్నద్ధం అవుతోందా? ఆమెని దృష్టిలో ఉంచుకుని దర్శకులు పాత్రల్ని సిద్ధం చేస్తున్నారా? నిజమే అనే సంకేతాలు ఇస్తున్నాయి తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమ వర్గాలు. కొన్నాళ్లుగా ఆమెకు సంబంధించి రెండు పరిశ్రమల్లోనూ రోజుకొక కొత్త కబురు వినిపిస్తోంది. తన సొంత నిర్మాణంలో 'మా ఇంటి బంగారం' సినిమాని ఇప్పటికే ప్రకటించిన సమంత... ఇతర సినిమాలపై కూడా దృష్టిపెట్టినట్టు తెలుస్తోంది. కథానాయికగా ఆమె పూర్తి స్థాయి సినిమా చేయక చాలా కాలమైంది. 'ఖుషి' తర్వాత ఆమె ఇటీవల 'శుభం'లో ఓ చిన్న అతిథి పాత్రలో మెరిశారంతే. పలువురు అగ్ర కథానాయకుల సినిమాల విషయంలో ఆమె పేరు వినిపించినా, ఏదీ కార్యరూపం దాల్చలేదు.

అయితే తాజాగా రామ్‌చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమా విషయంలో ఆమె పేరు బలంగా వినిపిస్తోంది. ఇందులోని ఓ ప్రత్యేక గీతం కోసం సమంతని సంప్రదించారని సమాచారం. 'పుష్ప' సినిమాలో 'ఊ అంటావా...' పాట చేశాక, మళ్లీ ఆమె ప్రత్యేక గీతం చేయలేదు. 'పెద్ది'లో ఆమె సందడి చేసే అవకాశాలున్నాయని సమాచారం. అలాగే తమిళం నుంచి కూడా ఓ కొత్త కబురు వినిపిస్తోంది. అక్కడ లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందనున్న 'ఖైదీ 2' సినిమాలో సమంత నటించే అవకాశాలున్నట్టు ప్రచారం సాగుతోంది. 'ఖైదీ' సినిమాలో కథానాయికలెవ్వరూ ఉండరు. కానీ 'ఖైదీ2'లో ఓ నాయికని పరిచయం చేయాలనే ఆలోచనలో లోకేశ్ ఉన్నట్టు సమాచారం.



# చిచ్చుపెట్టిన పరమ సుందరి



'టాప్ హీరో' ఎవరనేది నిర్ణయించడానికి, వారు సాధించిన విజయాలు, బాక్సాఫీస్ లెక్కలను ప్రామాణికంగా తీసుకుంటుంటారు మన సినీ అభిమానులు. అయితే వాటన్నిటితో సంబంధం లేకుండా ప్రతీ భాషలో ఒకరిద్దరు హీరోలను రికార్డులకు అతీతంగా లెజెండరీ నటులుగా గౌరవించుకుం టారు. టాలీవుడ్ కి మెగాస్టార్ చిరంజీవి, కోలీవుడ్ లో సూపర్ స్టార్ రజనీకాంత్, మాలీవుడ్ లో మోహన్ లాల్ మమ్ముట్టి.. ఇలా ప్రతీ ఇండస్ట్రీలో దిగ్గజ నటులు ఉన్నారు. ఆయా ఇండస్ట్రీల పేర్లు వచ్చినప్పుడు ఎవరైనా ఆ హీరోల పేర్లే ప్రస్తావిస్తుంటారు. కానీ ఇటీవల వచ్చిన 'పరమ సుందరి' ట్రైలర్ లో తెలుగు నుంచి చిరుని కాకుండా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ని పాపులర్ హీరోగా పేర్కొనడం నెట్టింట హాట్ టాపిక్ గా మారింది.

సిద్ధార్థ్ మల్హోత్రా, జాన్వీ కపూర్ హీరో హీరోయిన్లుగా నటించిన రొమాంటిక్ కామెడీ డ్రామా 'పరమ సుందరి'. తుషార్ జలోటా దర్శకత్వం వహించిన ఈ హిందీ చిత్రం ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రమోషన్స్ లో భాగంగా చిత్ర బృందం ట్రైలర్ ను లాంచ్ చేసింది. ఇందులో దక్షిణాది రాష్ట్రాలు - భాషలు - అక్కడ పాపులర్ హీరోల పేర్లను జాన్వీతో చెప్పించారు. కేరళ నుంచి మోహన్ లాల్, తమిళనాడులో రజనీకాంత్, కర్ణాటకలో యష్ పేరు చెబుతూ.. ఆంధ్రా నుంచి మాత్రం అల్లు అర్జున్ పేరు చెప్పి 'పుష్ప' సినిమాలో తగ్గేదేలే సిగ్నేచర్ మేనరిజమ్ కూడా చేయించారు. సరిగ్గా ఇక్కడే రచ్చ మొదలైంది.

తెలుగులో అల్లు అర్జున్ ఒక్కడే తోపు అన్నట్టు 'పరమ సుందరి' ట్రైలర్లో చూపించారని మిగతా హీరోల అభిమానులు మండిపడుతున్నారు. చిరంజీవి, నాగార్జున లాంటి సీనియర్ హీరోలు ఉండగా.. బన్నీ పేరు చెప్పడం సరికాదని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. 'బాహుబలి' సినిమాలతో అల్లు అర్జున్ కంటే ముందు ప్రభాస్ పాన్ ఇండియా స్టార్ అయ్యాడని రెబల్ స్టార్, దాన్ని నిలబెట్టుకుంటూ వరుస హిట్స్ కొడుతున్నాడని డార్లింగ్ ఫ్యాన్స్ రెచ్చిపోతున్నారు. మా హీరో క్రేజ్ సంగతి దేశం మొత్తం తెలుసంటూ పవన్ కళ్యాణ్ అభిమానులు మధ్యలో ఎంటర్ అవుతున్నారు.



# హిట్టు కొట్టాలంటే?

ఎన్టీఆర్- హృతిక్ రోషన్ కాంబినేషన్లో రూపొందిన వార్ 2 చిత్రానికి సంబంధించి తెలుగులో రూ.87.5కోట్ల బిజినెస్ జరిగినట్లు తెలుస్తోంది. దీంతో బ్రేక్ ఈవెన్ కావాలంటే రూ.88 కోట్ల నెట్ కలెక్ట్ చేయాల్సి ఉంటుంది. హృతిక్ రోషన్‌కి తెలుగులో పెద్దగా మార్కెట్ లేకపోవడం భారం మొత్తం ఎన్టీఆర్ మీదే భారం పడనుంది. ఈ వీకెండ్ వరకు ప్రీ బుకింగ్స్ బాగానే ఉండటంతో కలెక్షన్లు గట్టిగానే వచ్చేలా కనిపిస్తున్నాయి. ఈలోగా బ్రేక్ అయిపోతే సేఫ్ జోన్‌లోకి వెళ్లిపోవచ్చని నాగవంశీ ప్లాన్ అనుకుంటున్నాడట.

యంగ్ టైగర్ ఎన్టీఆర్ , హృతిక్ రోషన్ కాంబినేషన్లో తెరకెక్కిన ' వార్ 2 ' గురువారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. బాలీవుడ్ బాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై సినిమాటిక్ యూనివర్స్ నుండి వచ్చిన ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించారు. ఎన్టీఆర్ నటిస్తున్న తొలి బాలీవుడ్ సినిమా కావడంతో దీనిపై ఫ్యాన్స్ భారీ అంచనాలే పెట్టుకున్నారు. అయితే అంచనాలకి తగినట్లే సినిమా అద్భుతంగా ఉందని చూసినవాళ్లు చెబుతున్నారు. అయితే ఇందు కథ పెద్దగా ఏమీ లేదని, కేవలం యాక్షన్ సీక్వెన్స్‌గా ప్రాధాన్యత ఇచ్చారని మరికొందరు అంటున్నారు. ఎన్టీఆర్ రోల్ సైడ్ క్యారెక్టర్‌లా ఉందని, హృతిక్ రోషన్ పూర్తిగా డామినేట్ చేసేవాడని చెబుతున్నారు. మొత్తానికి ఊహించినంతగా అయితే మూవీ లేదని టాక్ వినిపిస్తోంది.

మొన్న ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నాగవంశీ మాట్లాడుతూ.. 'వార్ 2' చిత్రాన్ని హిట్ చేయాల్సిన బాధ్యత ఎన్టీఆర్ అభిమానులదేనని, ఫస్ట్ డే హిందీ కంటే తెలుగులో ఒక్క రూపాయి అయినా ఎక్కువ రావాలని పిలుపునిచ్చారు. అంతేకాదు 'దేవర' ఫస్ట్ డే కలెక్షన్లని దాటేయాలని అన్నారు. దీంతో నాగవంశీ కామెంట్లపై కొందరు విమర్శలు గుప్పించారు.

'వార్ 2' చిత్రానికి తెలుగులో రూ.87.5 కోట్ల థియేట్రికల్ బిజినెస్ జరిగింది. నైజాంలో రూ.30కోట్లు, సీడెడ్ రూ.18 కోట్లు, ఉత్తరాంధ్ర రూ.10 కోట్లు, ఈస్ట్ రూ.3కోట్లు, వెస్ట్ రూ.3 కోట్లు, గుంటూరు రూ.3.5కోట్ల, కృష్ణా రూ.4 కోట్లు, నెల్లూరు రూ.3 కోట్లు, రెస్టాఫ్ ఇండియా రూ. 4 కోట్లు, ఓవర్సీస్ రూ.4 కోట్ల బిజినెస్ జరిగింది. దీంతో ఈ మూవీ బ్రేక్ ఈవెన్ కావాలంటే రూ.88 కోట్ల నెట్ వసూలు చేయాల్సి ఉంది. అయితే ఈ చిత్రానికి వచ్చిన టాక్‌తో ఇంత మొత్తంలో బ్రేక్ ఈవెన్ సాధ్యమేనా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎంత ఎన్టీఆర్ నటించింది అయినా 'వార్ 2' బాలీవుడ్ మూవీగానే మన ప్రేక్షకులు చూస్తున్నారు. పైగా టాక్ కూడా మరీ సూపర్‌హిట్ రేంజులో రాలేదని అంటున్నారు.



# మగాడిలా ఉంది...

సీతా మహాలక్ష్మిగా గుర్తింపు పొందిన మృణాల్ ఠాకూర్ గతంలో హీరోయిన్ బిపాసా బసుపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒకప్పుడు బిపాసా కంటే తానే అందంగా ఉంటానని మృణాల్ చేసిన కామెంట్స్‌పై బిపాసా తాజాగా పరోక్షంగా స్పందించారు. మహిళలు దృఢంగా ఉండాలంటూ ఆమె పెట్టిన పోస్ట్ చర్చనీయాంశంగా మారింది. అంతేకాకుండా రోనాల్డోతో ఉన్న వీడియోను షేర్ చేస్తూ తన స్థాయిని చాటిచెప్పారని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

మృణాల్ ఠాకూర్ క్రేజీ ఆఫర్స్ అందుకోక ముందు గతంలో బిపాసా బసుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఓ మీడియా చిట్ చాట్ లో మృణాల్ మాట్లాడుతూ తాను బిపాసా కంటే చాలా బెటర్ గా ఉంటానని అన్నారు. "ఎవరైనా కండలు తిరిగిన పురుషుడిలా కనిపించే అమ్మాయిని పెళ్లి చేసుకోవాలని అనుకుంటారా?. వెళ్లి బిపాసా బసుని మ్యారేజ్ చేసుకో. బిపాసా కంటే నేనే చాలా అందంగా ఉంటాను" అని మృణాల్ కామెంట్స్ చేశారు. ఈ వీడియో ఇప్పుడు వైరల్ గా మారింది. దీనిపై పలువురు బాలీవుడ్ సెలబ్రిటీలు కూడా రియాక్ట్ అవుతున్నారు. ఈ నేపథ్యంలో బిపాసా సోషల్ మీడియాలో పెట్టిన ఓ పోస్ట్ చర్చనీయాంశంగా మారింది. బిపాసా మహిళలను ఉద్దేశిస్తూ బిపాసా బసు ఇన్స్టాగ్రామ్ లో ఓ కొటేషన్ పెట్టారు. "బలమైన స్త్రీలు ఎప్పుడూ ఒకరినొకరు మద్దతుగా నిలవాలి. అందమైన మహిళలూ కండలు పెంచండి.. ఎందుకంటే మహిళలంతా ఎంతో బలంగా, దృఢంగా ఉండాలి. కండరాలు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండటానికి సహాయ పడతాయి. అమ్మాయిలు బలంగా కనిపించకూడదు లేదా శారీరకంగా బలంగా ఉండకూడదు అనే పాతకాలపు ఆలోచనల నుంచి బయటకు రండి" అని బిపాసా స్టోరీలో పేర్కొన్నారు. దీనికి 'మిమ్మల్ని మీరు ప్రేమించుకోండి' అని క్యాప్షన్ పెట్టారు.కండలు గురించి మృణాల్ ఠాకూర్ కామెంట్స్ చేసిన వీడియో వైరల్ అవుతున్న నేపథ్యంలో, దానికి కౌంటర్ గానే బిపాసా బసు ఈ పోస్ట్ పెట్టినట్లుగా నెటిజన్లు భావిస్తున్నారు. అలానే ఫోర్చుగీసు ఫేమస్ ఫుట్ బాల ప్లేయర్ క్రిస్టియానో రోనాల్డోతో కలిసి ఉన్న ఓ వీడియోని కూడా బిపాసా సోషల్ మీడియాలో పంచుకున్నారు.

# 1000 శాతానికి పైగా లాభం



"ఇందుగలడు అందులేడని సందేహం వలదు.. ఎందెందు వెదికి చూచినా.. అందందే గలడు".. అని భక్త ప్రహ్లాదుడు తన స్వామి నరసింహ గురించి.. తండ్రి హిరణ్యకశిపుడికి చెబుతాడు. ప్రహ్లాద చెప్పినట్లే సినిమా థియేటర్లలోనూ కొలువై.. నరసింహ స్వామి ప్రభంజనం సృష్టించాడు. 'మహావతార్ నరసింహ' సినిమా పుణ్యమా అని థియేటర్లన్నీ నరసింహస్వామి ఆలయాలుగా మారిపోగా.. ప్రేక్షకులంతా తీర్థక్షేత్రానికి వెళ్లినట్లు చెప్పులు బయట విడిచి.. హాలులో కీర్తనలు, భజనలతో హోరెత్తించారు. ఈ మధ్య ఈ సినిమా సృష్టించిన ప్రభంజనం అంతా ఇంతా కాదు. మొట్టమొదటిసారి రూ. 200 కోట్లకు పైగా వసూలు చేసిన భారతీయ యానిమేటెడ్ మూవీగా రికార్డు క్రియేట్ చేసింది. పెట్టిన బడ్జెట్‌కు 1000 శాతానికి పైగా రిటర్న్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ కలెక్ట్ చేసి డివైన్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. బాహుబలి సినిమా ఇండియన్ సినిమాను మరో ఎత్తుకు తీసుకెళ్లగా.. ఇప్పుడు మహావతార్ నరసింహా సినిమా ఇచ్చిన విజయం ఇండియన్ యానిమేషన్ ముఖచిత్రాన్ని మార్చేయనుంది. 'ది లయన్ కింగ్' లాంటి విదేశీ చిత్రాల హవా నడుస్తున్న వేళ ఇండియన్ మైథాలజీతో తెరకెక్కించిన ఈ సినిమా ఒక పవర్‌ఫుల్ మెసేజ్ ఇచ్చింది. ఇంతటి విజయాన్ని నమోదు చేసిన 'మహావతార్ నరసింహ'ను తీసింది.. ఏ ప్రముఖ స్టూడియోనో, ఏ పేరున్న నిర్మాతో కాదు. యానిమేషన్, స్టోరీ టెల్లింగ్‌పై అమితమైన ఆసక్తి ఉన్న కొంత మంది మాత్రమే. అది కూడా ఒక చిన్న స్టూడియోలో. ఈ సినిమా కోసం దర్శకుడు అశ్విన్ కుమార్ తన బృందంతో దాదాపు ఐదేళ్లు కష్టపడ్డారు. మొదట్లో ఈ సినిమా గురించి ఎవరికీ చెప్పినా.. నో అనే సమాధానమే వచ్చింది. లాభం లేదని తామే స్వయంగా నిర్మాణం చేపట్టాలని నిర్ణయించుకున్నారు. చిత్ర బృందం తమ సేవింగ్స్ అన్నీ దీనిపైనే ఖర్చు చేశారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,